సంచలన దినపత్రిక
# హంస కలం వార్త
PRGI :T/TG/2026/0126/4786/1242
తెలంగాణ - ఆంధ్రప్రదేశ్,సంపుటి :01,సంచిక :40,చీఫ్ ఎడిటర్ : వడ్లె మధుసూదన్ చారి,వెల రూ. 4/-.
మంగళవారం 24-02-2026

రిపోర్టర్లు కావలెను
హైదరాబాద్ కేంద్రంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో దిగ్విజయంగా నడపబడుచున్న హంస కలం వార్త పత్రికకు జిల్లాల వారిగా స్టాపర్‌లు, మండలాల వారిగా
రిపోర్టర్లు కావలెను ( అనుభవం గల వారికి ప్రాధాన్యత )
సంప్రదించవలసిన సెల్ నెంబర్
9346255044
9966555449
సంచలన దినపత్రిక హంస కలం వార్త PRGI :T/TG/2026/0126/4786/1242

## ఎప్పటి లాగే ఇండియా టారిఫ్స్ చెల్లించాల్సిందే !

డొనాల్డ్ ట్రంప్ విధించిన టారిఫ్స్ అమెరికా సుప్రీం కోర్టు కొట్టివేస్తూ తాజాగా నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే.



డొనాల్డ్ ట్రంప్ విధించిన టారిఫ్స్ అమెరికా సుప్రీం కోర్టు కొట్టివేస్తూ తాజాగా నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. సుంకాలు విధించే అధికారం అసలు అధ్యక్షుడికి ఉండబోదని, మిగతా 2లో

## వీసా సేవలను పునఃప్రారంభించిన బంగ్లాదేశ్

ఢిల్లీలో వీసా సేవలను ప్రారంభించిన బంగ్లాదేశ్

ప్రధానిగా తారిఖ్ రెహమాన్ బాధ్యతలు చేపట్టిన మూడు రోజుల్లోనే కీలక నిర్ణయం

త్వరలోనే బంగ్లాదేశ్ లో వీసా సేవలను ప్రారంభించనున్న భారత్



ఢిల్లీలోని బంగ్లాదేశ్ రాయబార కార్యాలయం శుక్రవారం నుంచి భారతీయులకు మిగతా 2లో

## వాణిజ్య ఒప్పందంపై త్వరలో సంతకాలు: గోర్

ఒప్పందంపై 23 నుంచి చర్చలు

భారత్, అమెరికా వాణిజ్య ఒప్పందంపై అతి త్వరలో సంతకాలు జరుగుతాయని భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ వెల్లడించారు.



న్యూఢిల్లీ: భారత్, అమెరికా వాణిజ్య ఒప్పందంపై అతి త్వరలో సంతకాలు జరుగుతాయని భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ వెల్లడించారు. అవి బహుశా మిగతా 2లో

## 'చంద్రబాబు సర్కార్ ఎందుకు తోకముడిచింది?'




- వైసీపీని, జగన్ ను హిందువులకు దూరం చేసే కుట్ర జరుగుతోంది
- తిరుమల లడ్డూపై చంద్రబాబు అసత్యాలు ప్రచారం చేశారన్న మల్లాది విష్ణు
- సీబీఐ రిపోర్టు వచ్చినా జగన్ పై బురద చల్లుతున్నారని మండిపాటు
- ఏకసభ్య కమిషన్ ప్రభుత్వ కనుసన్నల్లోనే ఉంటుందని వ్యాఖ్య

తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు అసత్యాలు ప్రచారం చేశారని, రాష్ట్రానికి పెద్దగా, బాధ్యతగా ఉండాల్సిన వ్యక్తి స్థానానికి ఇది తగదని వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు విమర్శించారు. వెంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదాన్ని రాజకీయాలకు వాడుకోవడం మిగతా 2లో

## కొందరు అంతే..
# ఎప్పుడూ బూతులే

రోడ్లపై ఉన్న చెత్తనే కాదు.. చెత్త రాజకీయాలను కూడా పూర్తిగా క్లీన్ చేస్తా

చెత్త ఇవ్వండని, నిత్యావసరాలు తీసుకోండని ప్రజలకు సీఎం చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు.

పల్నాడు జిల్లా వినుకొండ లో స్వచ్ఛ రథాలను ఆయన ప్రారంభించారు.

పాత వస్తువులు ఇస్తే బదులుగా నిత్యావసరాలు ఇస్తారని చెప్పారు.

ప్రజలకు స్వచ్ఛమైన గాలి, నీరు ఇవ్వాలన్నదే తన ఆలోచన అని పేర్కొన్నారు.

గ్రామ స్వచ్ఛ రథాలు ప్రతి ఇంటి వద్దకు వచ్చి చెత్తను సేకరిస్తామని సీఎం చంద్రబాబు చెప్పారు.

తన ఆలోచనంతా ప్రజలకు స్వచ్ఛమైన గాలి, నీరు ఇవ్వాలనే దానిపైనే ఉంటుందన్నారు.

పౌరుషాల గడ్డ పల్నాడు అని, ఈ ప్రాంతానికి వస్తే వైబ్రేషన్స్ వస్తాయన్నారు.

శివరాత్రి అంటే కోటప్పకొండ ప్రభలు ప్రత్యేకమని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

పల్నాడు జిల్లా వినుకొండలో జరిగిన 'స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు..


**చెత్త ఇవ్వండి.. నిత్యావసరాలు తీసుకోండి**

**ప్రతి మండలానికి ఒక స్వచ్ఛరథం ఉంటుంది**

**ప్రజల పైన చెత్త పన్ను కూడా వేశారు**

**ప్రతి ఇంటికి కుళాయి ద్వారా రక్షిత మంచినీరు**

**లక్ష మందికి త్రాగునీరు అందుతుంది**



పల్నాడు ప్రాంత ప్రజల చిరకాల కల అయిన వరికపుడిశెల ప్రాజెక్టును తమ ప్రభుత్వమే పూర్తి చేస్తుందని ముఖ్యమంత్రి ఈ సభలో హామీ ఇచ్చారు. ఈ ప్రాజెక్టు ద్వారా లక్షా పాతిక వేల ఎకరాలకు సాగునీరు, లక్ష మందికి త్రాగునీరు అందుతుందని ఆయన వివరించారు.

చెత్త ఇవ్వండని, నిత్యావసరాలు తీసుకోండని ప్రజలకు సీఎం చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. పల్నాడు జిల్లా వినుకొండ లో స్వచ్ఛ రథాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి మండలానికి మిగతా 2లో

## వైసీపీ నేతలు ముక్కు నేలకు రాసి
# క్షమాపణ చెప్పాల్సిందే



- వేంకటేశ్వరస్వామి భక్తులా ? ఏసు భక్తులా ?
- ఏపీ శాసనమండలిలో వైసీపీ ఎమ్మెల్సీలు అవలంభించిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని టీటీడీ సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి తెలిపారు.
- శనివారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన..వైసీపీ సభ్యులపై తీవ్ర విమర్శలు చేశారు. దేవుడిని అవమానించేలా ప్రవర్తించిన వైసీపీ నేతలకు టీటీడీ నుంచి లీగల్ నోటీసులు పంపుతామని హెచ్చరించారు.

ఏపీ శాసనమండలిలో వైసీపీ ఎమ్మెల్సీలు అవలంభించిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని టీటీడీ సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి తెలిపారు. శనివారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన..వైసీపీ సభ్యులపై తీవ్ర విమర్శలు చేశారు. దేవుడిని అవమానించేలా ప్రవర్తించిన మిగతా 2లో

## కాంగ్రెస్ కార్యకర్తల నిరసన
# దిగ్భ్రాంతి కలిగించింది

**ఈ కేసులో తమకు న్యాయం జరుగుతుంది**

చాలా పెద్ద తప్పు చేశావ్ జగన్: లోకేష్

ఏఐ సదస్సులో యూత్ కాంగ్రెస్ ఆందోళనపై మంత్రి లోకేశ్ ఆగ్రహం

దేశ ప్రతిష్ఠ దెబ్బతీసేలా వ్యవహరించారని తీవ్ర విమర్శ

ప్రతిష్ఠాత్మక వేదికలను రాజకీయాలకు వాడుకోవడం సరికాదన్న లోకేశ్

ఆవిష్కరణలపై దృష్టిపెట్టి దేశాన్ని నిర్మించుకోవాలని పిలుపు



ఢిల్లీలో నిన్న "ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026"లో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు మిగతా 2లో

## రాజకీయాల్లో బూతులు మాట్లాడేవారిని ప్రోత్సహించకూడదు



ఏఐ అంటేనే భయమేస్తోంది

ఏఐ'ని అదుపుచేసి ముందుకు వెళ్లాలి.. మానవ సంబంధాలు మంటగలిసిపోతాయేమో: వెంకయ్యనాయుడు ఆందోళన

విద్వేషాలు రెచ్చగొట్టేలా ఉండకుండా ఏఐని కట్టడి చేయాలన్న మాజీ ఉప రాష్ట్రపతి

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కారణంగా మిగతా 2లో

## స్వామి వారి పటాలను
# అలా చూసి నిశ్చేష్టులమయ్యాం

**వైసీపీకి ఏ రకమైన నమ్మకాలు లేవు.**

అత్యున్నత చట్టసభ అయిన శాసన మండలిలో వైసీపీ నేతలు వేంకటేశ్వర స్వామి చిత్రపటానికి చేసిన అపచారాన్ని ప్రజలందరికీ తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ మీడియా సమావేశం ఏర్పాటు చేశామని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.

తూర్పుగోదావరి జిల్లా ప్రజాప్రతినిధులు, కూటమి నేతలతో కలిసి ఆయన మాట్లాడారు.

'పవిత్రమైన దేవుడి పటాలను గాలిలో ఊపుతూ, ఆ తర్వాత వాటిని నిర్లక్ష్యంగా కిందకు విసిరివేయడం చూసి మేము నిశ్చేష్టులమయ్యాం.



అత్యున్నత చట్టసభ అయిన శాసన మండలిలో వైసీపీ నేతలు వేంకటేశ్వర స్వామి చిత్రపటానికి చేసిన అపచారాన్ని ప్రజలందరికీ తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ మీడియా సమావేశం ఏర్పాటు చేశామని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. మిగతా 2లో

## క్షేత్రస్థాయిలో భారీగా సభ్యత్వాలు చేయించాలి



- ఈ నెల 26 నుంచి జనసేన ఉద్యమి సభ్యత్వాలు.. నాదెండ్ల మనోహర్ కీలక సూచనలు
- పార్టీ నేతలతో నాదెండ్ల మనోహర్ టెలీకన్ఫరెన్స్
- జెన్ జీని పార్టీకి దగ్గర చేయాలన్న నాదెండ్ల

జనసేన పార్టీ బలోపేతం దిశగా ఆ పార్టీ మరో కీలక అడుగు వేస్తోంది. జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం మిగతా 2లో

## ఏఐ సమ్మిట్‌లో యువ కాంగ్రెస్
# వ్యవహారం సిగ్గుచేటు

గౌతమ్ రెడ్డిని స్మరించుకున్న జగన్

2022 ఫిబ్రవరి 21న గుండెపోటుతో మృతి చెందిన గౌతమ్ రెడ్డి

అందరూ సిగ్గుపడేలా యూత్ కాంగ్రెస్ వ్యవహరించింది

మాజీ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి వర్ధంతి నేడు. ఈ సందర్భంగా తన స్నేహితుడు గౌతమ్ రెడ్డిని వైసీపీ అధినేత జగన్ స్మరించుకున్నారు.

ఎక్స్ వేదికగా భోవోద్వేగంతో ని కూడిన పోస్టును పెట్టారు.

మన స్నేహాన్ని, జ్ఞాపకాలను ఎప్పటికీ గుర్తుంచుకుంటానని తెలిపారు.

ఒక స్నేహితుడిగా, సోదరుడిగా ఎప్పటికీ గుర్తుండిపోతావని ట్వీట్ లో పేర్కొన్నారు.

గౌతమ్ రెడ్డితో జగన్ ఎంతో సన్నిహితంగా ఉండేవారనే విషయం తెలిసిందే.

2022 ఫిబ్రవరి 21న గౌతమ్ రెడ్డి మృతి చెందారు.

గుండెపోటుకు గురైన ఆయన హైదరాబాద్ లోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు.

**టీ షర్టులు విప్పేసి నినాదాలు చేసిన వైనం**

**మన స్నేహాన్ని ఎప్పటికీ గుర్తుంచుకుంటా: జగన్**

**మేకపాటి గౌతమ్ రెడ్డి వర్ధంతి**

ప్రపంచ దిగ్గజాలు వచ్చే సమ్మిట్ లో అలా ప్రవర్తించడం ఏంటని విమర్శలు వస్తున్నాయి. మరోవైపు కాంగ్రెస్ నిరసనకు వ్యతిరేకంగా నేడు బీజేపీ దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఆందోళనలు చేపడుతోంది.



మాజీ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి వర్ధంతి నేడు. ఈ సందర్భంగా తన స్నేహితుడు గౌతమ్ రెడ్డిని వైసీపీ అధినేత జగన్ స్మరించుకున్నారు. మిగతా 2లో

## శ్రీవారిని రాజకీయ ఆయుధంగా
# వాడుకోవడం మహాపాపం



- చిలకలూరిపేటలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన సంప్రోక్షణ చర్యలు, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు.
- కూటమి నాయకులతో కలిసి ఆలయాన్ని శుద్ధి చేశారు ప్రత్తిపాటి.

చిలకలూరిపేటలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన సంప్రోక్షణ చర్యలు, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో మిగతా 2లో

## ఎప్పటి లాగే ఇండియా టారిఫ్స్ చెల్లించాల్సిందే !

ఇప్పటి వరకు వసూలు చేసిన వాటిని తిరిగి ఇచ్చేయాలని ఆదేశాలు జారీ చేసింది సుప్రీం కోర్టు.అయితే సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ భేఖాతరు చేస్తున్నారు.టారిఫ్స్ కు వ్యతిరేకంగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రభావం ఇండియా-ఖా ట్రేడ్ ఒప్పందంపై ఉండబోదని తాజాగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ క్లారిటీ ఇచ్చారు. ఈ ఒప్పందంలో ఎలాంటి మార్పు ఉండబోదని కుండ బద్దలు కొట్టి చెప్పారు. యధావిధిగా అమెరికాకు ఇండియా సుంకాలు చెల్లిస్తుందని కీలక ప్రకటన చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ గొప్ప జెంటిల్మెన్ అంటూ వ్యాఖ్యానించారు. తన వ్యతిరేకుల కంటే చాలా తెలివైన వ్యక్తి అని కొనియాడారు. కానీ మనల్ని ఆయన మోసం చేస్తున్నారని... అందుకే డీల్ చేసుకున్నట్లు తెలిపారు. అమెరికాకు ఇండియా టారిఫ్స్ చెల్లిస్తుంది... కానీ ఇండియాకు మాత్రం అమెరికా చెల్లించబోదని మరో బాంబు పేల్చారు ట్రంప్.అటు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కొంతమంది న్యాయమూర్తులు విదేశీ ప్రయోజనాలకు ప్రభావితం అయ్యారని షాకింగ్ కామెంట్స్ చేశారు. కోర్టులోని కొంతమంది సభ్యులను చూసి సిగ్గు పడుతున్న అంటూ ఫైర్ అయ్యారు. వాణిజ్య ఎజెండా నుంచి వెనక్కి తగ్గేది లేదని ట్రంప్ స్పష్టం చేశారు. ఇంకా బలమైన పద్ధతులు తనకు తెలుసు అని వార్నింగ్ కూడా ఇచ్చారు. సుప్రీంకోర్టు తీర్పు తర్వాత అన్ని దేశాలపై పది శాతం అదనంగా సుంకం విధించేందుకు కూడా ట్రంప్ నిర్ణయం తీసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి.

## వీసా సేవలను పునఃప్రారంభించిన బంగ్లాదేశ్

అన్ని రకాల వీసాల మంజూరు సేవలను పునఃప్రారంభించింది. గత రెండు నెలలుగా పూర్తిగా నిలిచిపోయిన ఈ సేవలు ఇప్పుడు మళ్లీ అందుబాటులోకి వచ్చాయి.బంగ్లాదేశ్ నూతన ప్రధానిగా తారిఖ్ రెహమాన్ బాధ్యతలు చేపట్టిన మూడు రోజుల్లోనే ఈ సానుకూల నిర్ణయం తీసుకున్నారు. ఢిల్లీలో వీసా సేవలు ప్రారంభమయ్యాయి. త్వరలో ఢాకాలోని భారత రాయబార కార్యాలయంలో కూడా బంగ్లాదేశ్ నుంచి భారత్ కు వీసాలు జారీ చేసే సేవలు మళ్లీ మొదలవుతాయని బంగ్లాలోని భారత రాయబార కార్యాలయం అధికారి అనిరుద్ధ దాస్ తెలిపారు. మెడికల్, టూరిజం సహా అన్ని రకాల వీసాలు అందుబాటులోకి రానున్నాయి. దీంతో, ఇరు దేశాల మధ్య సంబంధాలు మళ్లీ గాడిన పడే అవకాశం ఉంది.

## వాణిజ్య ఒప్పందంపై త్వరలో సంతకాలు: గోర్

ఈ వారమే జరగవచ్చని అభిప్రాయపడ్డారు. ఇరుదేశాల నడుమ మధ్యంతర ఒప్పందం కుదరడం నిజంగా గొప్ప విషయమన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్ల విషయంలో భారత్ ఇప్పటికే తమకు స్పష్టమైన హామీ ఇచ?చిందని ఆయన చెప్పారు. వెనెజువెలా నుంచి చమురు కొనుగోలు చేసేలా భారత్‌తో అమెరికా చురుగ్గా చర్చలు జరుపుతోందని సంకేతాలిచ్చారు. అయితే చమురు సంబంధిత అంశాలపై ప్రస్తుతం ఇంతకంటే లోతుగా చెప్పదలచుకోలేదన్నారు. శుక్రవారం గోర్ ఇక్కడ మీడియాతో మాట్లాడారు. “ఒక్క భారత్ అనే కాదు, రష్యా నుంచి ఏ దేశమూ చమురు కొనుగోలు చేయొద్దన్నదే అమెరికా స్పష్టమైన వైఖరి. ఈ విషయంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చాలా స్పష్టతతో ఉన్నారు. రష్యా చమురు కొనుగోలు చేసే దేశాలతో శాంతి చర్చలకు పూర్తిస్థాయిలో మంగళం పాడాలని ఆయన నిర్ణయించుకున్నారు”అని తెలిపారు. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో అతి త్వరలో భారత్‌లో పర్యటించనున్నట్టు గోర్ చెప్పారు. రష్యా చమురు కొనుగోళ్లపై గోర్ వ్యాఖ్యలను విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్ధీర్ జైస్వాల్‌తో ప్రస్తావించగా, దీనిపై గతంలో విదేశాంగ కార్యదర్శి విక్రం మిస్రీ చేసిన వ్యాఖ్యలను ఆయన గుర్తు చేశారు. చమురు విషయంలో నిత్యం ఒకటికి మించిన దిగుమతి మార్గాలను భారత్ అందుబాటులో ఉంచుకుంటుందని గత వారం మిస్రీ స్పష్టం చేయడం తెలిసిందే. ఈ విషయంలో జాతీయ ప్రయోజనాలకే ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఆయన చెప్పారు. మధ్యంతర వాణిజ్య ఒప్పందం తాలూకు చట్టపరమైన అంశాల ఖరారుకు భారత్, అమెరికా ఉన్నతాధికారుల బృందం సోమవారం చర్చలు జరపనుంది. ఇవి అమెరికాలో మూడు రోజుల పాటు కొనసాగుతాయని కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. భారత బృందానికి కేంద్ర వాణిజ్య శాఖ అదనపు కార్యదర్శి దర్పణ్ జైన్ సారథ్యం వహిస్తున్నారు. చర్చలు పూర్తయి అంతా కొలిక్కి వచ్చిన అనంతరం ఒప్పందంపై మార్చిలో సంతకాలు జరుగుతాయని భావిస్తున్నారు.

## ‘చంద్రబాబు సర్కార్ ఎందుకు తోకముడిచింది?’

దుర్మార్గమని అన్నారు. విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. లడ్డూ తయారీకి వినియోగించిన నెయ్యిలో జంతువుల కొవ్వు లేదని సీబీఐ సిట్ చార్జ్ షీట్ లో తెలిపిందని విష్ణు అన్నారు. తప్పుడు ప్రచారం చేసినందుకు కూటమి నేతలు ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వైసీపీని, జగన్ ను హిందువులకు దూరం చేసేందుకు కుట్ర పన్నారని... సీబీఐ రిపోర్టు వచ్చినా జగన్ పై బురద చల్లడం మానుకోలేదని దుయ్యబట్టారు. నెయ్యి వ్యవహారంపై కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ ప్రభుత్వ కనుసన్నల్లోనే ఉంటుందని... వారికి తగ్గట్టుగానే రిపోర్టు ఇస్తుందని అన్నారు. శాసనమండలిలో ఇందాపూర్, భోలేబాబా, హెరిటేజ్‌పై చర్చకు వైసీపీ తీర్మానం ఇచ్చినా కూటమి ప్రభుత్వం ఎందుకు తోక ముడిచిందో సమాధానం చెప్పాలని విష్ణు డిమాండ్ చేశారు. జంతువుల కొవ్వు, బాత్ రూమ్ కెమికల్స్ కలిపారని ఏ ఆధారాలతో మాట్లాడారో చెప్పాలని అన్నారు. ఢిల్లీ నుంచి వచ్చిన తర్వాత చంద్రబాబు ఎందుకు మౌనంగా ఉన్నారో కూడా వివరణ ఇవ్వాలని అడిగారు. ఏపీలో లడ్డూ రాజకీయం నడుస్తోందంటూ వైఎస్సార్‌సీపీ నేత, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు మండిపడ్డారు. వెంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదాన్ని కూటమి ప్రభుత్వం రాజకీయానికి వాడుకుందని దుయ్యబట్టారు. శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. తిరుపతి లడ్డూలో జంతువు కొవ్వు కలిసిందని చంద్రబాబు చెప్పారు. రాష్ట్ర పెద్దగా బాధ్యతగా ఉండాల్సిన ముఖ్యమంత్రి అసత్యాలు, అబద్ధాలు ఆడారంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎలాంటి జంతువుల కొవ్వు లేదు.. కల్తీ జరగలేదని సీబీఐ ఛార్జ్‌షీట్‌లో పేర్కొందని.. చేసిన తప్పుడు ప్రచారానికి కూటమి నేతలు, ప్రభుత్వం ప్రజలకు క్షమాపణ చెప్పాలని మల్లాది విష్ణు డిమాండ్ చేశారు.

## వైసీపీ నేతలు ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాల్సిందే

వైసీపీ నేతలకు టీటీడీ నుంచి లీగల్ నోటీసులు పంపుతామని హెచ్చరించారు. జగన్ కళ్లలో ఆనందం కోసం.. మండలిలో వైసీపీ సభ్యులు దైవ ద్రోహానికి పాల్పడ్డారని మండిపడ్డారు.హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా కాళ్లకు చెప్పులు వేసుకుని స్వామివారి చిత్రపటాలను ప్రదర్శించడంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. వైసీపీ నేతలు వేంకటేశ్వరస్వామి భక్తులా ? ఏసు భక్తులా? అని నిలదీశారు.దేవుడి పట్ల ఇలా చేయడం ఎంతవరకూ సమంజసం అని ప్రశ్నించారు. వేంకటేశ్వస్వామి భక్తులైతే ఈ విధంగా ప్రవర్తించేవారు కాదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు హిందూ సంప్రదాయంపై దాడి చేశారని, అధికారంలో లేనపుడు కూడా అదే చేస్తున్నారని ఆరోపించారు. టీటీడీని టార్గెట్ చేసి ఇదంతా చేస్తున్నారన్నారు. తాడేపల్లి ప్యాలెస్ డైరెక్షన్లోనే ఇదంతా చేస్తున్నారని, పెద్దల సభను రాక్షస సభగా మార్చేశారని దుయ్యబట్టారు.శాసనమండలిలో వైసీపీ నేతలు కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి పట్ల చూపిన వ్యవహారాన్ని టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాశ్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ‘ఇది దైవద్రోహం..అపచారం’ అని మండిపడ్డారు. శాసనమండలిలో వైసీపీ నేతలు చెప్పులు, బూట్లు వేసుకుని వేంకటేశ్వర స్వామి ఫోటోలు పట్టుకోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. జగన్‌మోహన్ రెడ్డి కళ్లల్లో ఆనందం చూడాలని, ఆయనను సంతృప్తి పరిచేందుకు నేతలు వ్యవహరించిన తీరు దురదృష్టకరమని మండిపడ్డారు. ‘మీరు వేంకటేశ్వర స్వామి భక్తులా? యేసు భక్తులా?’ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. స్వామి భక్తులైతే ఈ విధంగా ప్రవర్తించరని ఆయన అన్నారు.వైసీపీ నేతలకు బుద్ధి లేదని భానుప్రకాశ్ రెడ్డి విమర్శించారు. 2019 నుంచి 2024 వరకు టీటీడీని టార్గెట్ చేసి దాడులు చేశారని గుర్తు చేశారు. వైసీపీ నేతలు చెప్పులు వేసుకొని వేంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని తీసుకువెళ్లిన సంఘటనపై న్యాయ నిపుణులతో మాట్లాడానని, స్వామివారి పట్ల అపచారం చేసిన వారికి లీగల్ నోటీసులు జారీ చేస్తామని హెచ్చరించారు. హిందువులను గౌరవించే వ్యక్తి అయితే జగన్ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తాడేపల్లి ప్యాలెస్ నుంచే దీనికి డైరెక్షన్ జరిగిందని ఆరోపించారు. ఉద్దేశపూర్వకంగా హిందూ ధర్మాన్ని, దేవాలయాలను అవహేళన చేసే విధంగా వ్యవహరించారని ఆయన మండిపడ్డారు.

## క్షేత్రస్థాయిలో భారీగా సభ్యత్వాలు చేయించాలి

ఈ నెల 26న ప్రారంభం కానుంది. ఈ ప్రణాళికపై పార్టీ నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన జనసేన అగ్రనేత, మంత్రి నాదెండ్ల మనోహర్... క్షేత్రస్థాయిలో భారీగా సభ్యత్వాలు చేయించాలని సూచించారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సభ్యత్వ నమోదుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు.రెండు వారాల సమయాన్ని వినియోగించుకుని సమష్టిగా భారీగా సభ్యత్వాలను చేయించేలా లక్ష్యాలు పెట్టుకోవాలని అన్నారు. పార్లమెంటు నియోజకవర్గాల వారీగా సమన్వయకర్తలను నియమించనున్నట్టు తెలిపారు. క్షేత్రస్థాయిలో ప్రజల అభిప్రాయాలు సేకరించి స్పష్టమైన నివేదికలు తయారు చేయాలని ఆదేశించారు. స్థానిక సమస్యల పరిష్కారంలో చొరవ చూపితే పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని చెప్పారు. జెన్ జీని పార్టీకి దగ్గర చేయాలని... కొత్త సభ్యుల చేరికపై దృష్టి పెట్టాలని సూచించారు. గతంలో 12.6 లక్షల సభ్యత్వాలు నమోదయ్యాయని... ఈసారి రెట్టింపు సభ్యత్వాలు లక్ష్యంగా పెట్టుకోవాలని తెలిపారు.

## శ్రీవారిని రాజకీయ ఆయుధంగా వాడుకోవడం మహాపాపం

మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. కూటమి నాయకులతో కలిసి ఆలయాన్ని శుద్ధి చేశారు ప్రత్తిపాటి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరునితో వైసీపీ రాజకీయ పరాచకాలు ఆడుతోందని మాజీ మంత్రి తీవ్రంగా విమర్శించారు. స్వామివారిని రాజకీయ ఆయుధంగా వాడుకోవడం దుర్మార్గమని.. మహా పాపమని అన్నారు.శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతీయాలన్నదే వైసీపీ లక్ష్యమన్నారు. మండలిలో తమకు బలం ఉందని భావించి కుట్రలకు పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగించారని రుజువైనా కావాలనే శాసనమండలిలో రచ్చ చేస్తున్నారని ప్రత్తిపాటి పుల్లారావు వ్యాఖ్యానించారు. కల్తీ నెయ్యి అంశాన్ని పక్కదారి పట్టించడానికే హెరిటేజ్ సంస్థను రాజకీయాల్లోకి లాగారని తెలిపారు.రాజకీయాలకు తనను వాడుకుంటున్న వారిని శ్రీవారు కచ్చితంగా శిక్షిస్తారనేది చరిత్ర ఎరిగిన సత్యమని హెచ్చరించారు. హిందూ సమాజం, శ్రీవారి భక్తుల మనోభావాలు కాపాడటమే కూటమి ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టం చేశారు.

# కొందరు అంతే.. ఎప్పుడూ బూతులే

ఒక స్వచ్ఛరథం ఉంటుందని తెలిపారు. పాత వస్తువులు ఇస్తే బదులుగా నిత్యావసరాలు ఇస్తారని చెప్పారు. ప్రజలకు స్వచ్ఛమైన గాలి, నీరు ఇవ్వాలన్నదే తన ఆలోచన అని పేర్కొన్నారు. గ్రామ స్వచ్ఛ రథాలు ప్రతి ఇంటి వద్దకు వచ్చి చెత్తను సేకరిస్తామని సీఎం చంద్రబాబు చెప్పారు.తన ఆలోచనంతా ప్రజలకు స్వచ్ఛమైన గాలి, నీరు ఇవ్వాలనే దానిపైనే ఉంటుందన్నారు. పౌరుషాల గడ్డ పల్నాడు అని, ఈ ప్రాంతానికి వస్తే వైబ్రేషన్స్ వస్తాయన్నారు. శివరాత్రి అంటే కోటప్పకొండ ప్రభలు ప్రత్యేకమని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.పల్నాడు జిల్లా వినుకొండలో జరిగిన ‘స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర’ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు.. రాష్ట్రంలో పారిశుద్ధ్యం, అభివృద్ధిపై కీలక వ్యాఖ్యలు చేశారు.ప్రజలు తమకు అధికారం ఇచ్చింది దాడులు చేయడానికి కాదని, మంచి పరిపాలన అందించడానికే అని ఆయన స్పష్టం చేశారు. స్వచ్ఛ ఆంధ్ర అంటే కేవలం వీధులను ఊడ్చడం కాదని, రాష్ట్రాన్ని పూర్తిగా పరిశుభ్రంగా మార్చడమే తమ లక్ష్యమని వివరించారు. కేవలం రోడ్ల మీదున్న చెత్తనే కాకుండా రాష్ట్రంలోని చెత్త రాజకీయాలను కూడా పూర్తిగా క్లీన్ చేస్తామని సీఎం తేల్చిచెప్పారు. గత ప్రభుత్వం లక్షల కొద్దీ చెత్తను రోడ్ల పక్కన వదిలేసి, ప్రజల పైన చెత్త పన్ను కూడా వేశారని ఆయన విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ పన్నును రద్దు చేయడంతో పాటు పేరుకుపోయిన చెత్తను కూడా తొలగిస్తున్నామని చెప్పారు. ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రతి ప్రజా ప్రతినిధి పైనా ఉందని ఆయన గుర్తుచేశారు.పల్నాడు ప్రాంత ప్రజల చిరకాల కల అయిన వరికపుడిశెల ప్రాజెక్టును తమ ప్రభుత్వమే పూర్తి చేస్తుందని ముఖ్యమంత్రి ఈ సభలో హామీ ఇచ్చారు. ఈ ప్రాజెక్టు ద్వారా లక్షా పాతిక వేల ఎకరాలకు సాగునీరు, లక్ష మందికి త్రాగునీరు అందుతుందని ఆయన వివరించారు. జలజీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి కుళాయి ద్వారా రక్షిత మంచినీరు అందిస్తామని చెప్పారు. పల్నాడు ప్రాంత మిర్చి రైతుల కష్టాలను తీర్చడానికి త్వరలోనే ఒక ప్రత్యేక మిర్చి బోర్డును ఏర్పాటు చేసేందుకు గట్టి ప్రయత్నాలు చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. అలాగే ఎంతో చరిత్ర ఉన్న కారంపూడి పలనాటి వీరారాధన ఉత్సవాలను ఇకపై ప్రభుత్వ లాంఛనాలతో ఘనంగా నిర్వహిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు .స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఇంటిని శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచేలా ప్రతి పౌరుడు బాధ్యత తీసుకోవాలని ఆయన సూచించారు. చెత్త నుంచి సంపద సృష్టించే దిశగా ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ పద్ధతులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. పట్టణాలు, పల్లెలు అనే తేడా లేకుండా వంద శాతం చెత్త సేకరణ లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. మన పరిసరాలు శుభ్రంగా ఉంటే మనకు మంచి ఆలోచనలు వస్తాయని, అప్పుడే సమర్థవంతంగా పనిచేసి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా మార్చగలమని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. కొందరు అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా బూతులు మాట్లాడుతున్నారని, రెచ్చగొట్టే పనులు చేస్తున్నారని సీఎం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు.తప్పులు చేసిన వాళ్లు అఘాయిత్యం చేసుకునే పరిస్థితి వస్తుందని ఆయన తెలిపారు. తన భార్యను అసెంబ్లీలో అవమానించారని గుర్తుచేశారు. 23 క్లేమోర్ మైన్స్ ప్రయోగించినా తాను భయపడలేదన్నారు. వెంకటేశ్వరస్వామి తమ ఇంటి దైవం అని చెప్పారు. వెంకటేశ్వరస్వామి స్వయంగా తనను కాపాడారన్నారు. అలాంటి శ్రీవారిని అపవిత్రం చేస్తే సహిస్తామని అని ప్రశ్నించారు. అధికారంలో ఉన్న సమయంలో లడ్డూ నెయ్యిని కల్తీ చేసి ఇప్పుడు హెరిటేజ్ పేరు తీసుకొస్తు న్నారన్నారు. ప్రాణం పోయినా తాను తప్పు చేయనన్నారు. లడ్డూలో వినియోగించింది నెయ్యే కాదని సిట్ చెప్పిందని, తప్పు చేసి తప్పుకు నేందుకు ప్రయత్నం చేస్తున్నారని చంద్రబాబు మండిపడ్డారు. మెరుగుపరుచుకునేందుకు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పార్టీ విధానాలు, ప్రజల సమస్యలపై చర్చించేందుకు ఈ తరగతులు సహాయపడతాయని సీఎం అన్నారు.

# ఏఐ సమ్మిట్‌లో యువ కాంగ్రెస్ వ్యవహారం సిగ్గుచేటు

ఎక్స్ వేదికగా భోవోద్వేగంతో కూడిన పోస్టును పెట్టారు. మన స్నేహాన్ని, జ్ఞాపకాలను ఎప్పటికీ గుర్తుంచుకుంటానని తెలిపారు. ఒక స్నేహితుడిగా, సోదరుడిగా ఎప్పటికీ గుర్తుండిపోతావని ట్వీట్ లో పేర్కొన్నారు. గౌతమ్ రెడ్డితో జగన్ ఎంతో సన్నిహితంగా ఉండేవారనే విషయం తెలిసిందే. 2022 ఫిబ్రవరి 21న గౌతమ్ రెడ్డి మృతి చెందారు. గుండెపోటుకు గురైన ఆయన హైదరాబాద్ లోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఐసీయూలో దాదాపు 90 నిమిషాల పాటు వైద్యులు అత్యవసర చికిత్సలు చేసినప్పటికీ ఆయన ప్రాణాలు దక్కలేదు.ఏఐ సమ్మిట్‌లో యువజన కాంగ్రెస్ నిరసన తెలపడంపై ఏపీ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఎక్స్ వేదికగా స్పందించారు. ఏఐ సమ్మిట్‌లో యువజన కాంగ్రెస్ మనందరినీ సిగ్గుపడేలా చేసిందని పేర్కొన్నారు.మన రాజకీయాలు ఎటువైపు వెళుతున్నాయని ప్రశ్నించారు. ఎవరూ మన దేశాన్ని కించపర్చకూడదని, రాజకీయ విభేదాలు ఎలా ఉన్నా, ఎల్లప్పుడూ ప్రపంచం ముందు ఐకమత్యం ప్రదర్శించాలని తెలిపారు. కాగా జగన్ ట్వీట్ కు టీడీపీ సోషల్ మీడియా కౌంటర్ ఇస్తోంది.మరి సొంతరాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై, వస్తున్న కంపెనీలపై ఎందుకు అసత్య ప్రచారాలు చేస్తున్నారని ప్రశ్నిస్తోంది. జగన్ కు షర్మిల భయం పట్టుకుందని.. మోడీ అపాయింట్మెంట్ దొరకడం లేదని కామెంట్ చేస్తోంది. ఇదిలా ఉంటే ఏఐ సమ్మిట్ ఏఐ సమ్మిట్ లో యూత్ కాంగ్రెస్ ఆందోళన చేపట్టడం హాట్ టాపిక్ గా మారింది. ప్రపంచ దిగ్గజాలు వచ్చే సమ్మిట్ లో అలా ప్రవర్తించడం ఏంటని విమర్శలు వస్తున్నాయి. మరోవైపు కాంగ్రెస్ నిరసనకు వ్యతిరేకంగా నేడు బీజేపీ దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఆందోళనలు చేపడుతోంది.ఢిల్లీలో జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సులో నిన్న మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు ఎగ్జిబిషన్ హాల్ నంబర్-5 వద్ద నిరసనకు దిగారు. పదుల సంఖ్యలో వచ్చిన కార్యకర్తలు హఠాత్తుగా టీ-షర్టులు విప్పేసి భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వారి టీ-షర్టులపై ‘ఎప్‌స్టీన్స్ ఫైల్స్’, ‘మోదీ రాజీపడ్డారు’ వంటి వాక్యాలు, ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఫొటోలు ముద్రించి ఉన్నాయి.సదస్సుకు హాజరైన కొందరు ప్రతినిధులు నిరసనకారులను ప్రశ్నించగా ఇరువర్గాల మధ్య వాగ్వాదం జరిగింది. వెంటనే భద్రతా సిబ్బంది జోక్యం చేసుకుని నిరసనకారులను అక్కడి నుంచి తరలించారు. ఈ ఘటన సదస్సు ప్రాంగణంలో కలకలం రేపింది.ఈ ఘటనపై వైసీపీ అధినేత జగన్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎక్స్ వేదికగా ఆయన స్పందిస్తూ... ఏఐ సమ్మిట్ లో మనమంతా సిగ్గుపడేలా యూత్ కాంగ్రెస్ వ్యవహరించిందని మండిపడ్డారు. మన రాజకీయాలు ఎటువైపు వెళుతున్నాయని ప్రశ్నించారు. మన దేశాన్ని ఎవరూ, ఎప్పుడూ కించపరచకూడదని చెప్పారు. మన మధ్య ఎలాంటి రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ... ప్రపంచం ముందు అందరం ఐక్యంగా ఉండాలని అన్నారు. ఏఐ సమ్మిట్‌లో నిన్న(శుక్రవారం, ఫిబ్రవరి 20) యూత్ కాంగ్రెస్ వ్యవహార శైలిపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. యూత్ కాంగ్రెస్ కార్యకర్తల తీరు మనందరినీ సిగ్గుపడేలా చేసిందంటూ ట్వీట్ చేశారు. “అసలు మన రాజకీయాలు ఎటువైపు వెళ్తున్నాయి?. ఎవరూ మన దేశాన్ని ఎప్పుడూ కించపరచకూడదు. మన మధ్య రాజకీయ విభేదాలు ఎన్ని ఉన్నా.. ప్రపంచం ముందు అందరం ఐక్యంగా ఉండాలి” అని వైఎస్ జగన్ పేర్కొన్నారు.కాగా, ఇండియా కృత్రిమ మేధ(ఏఐ) ఇంపాక్ట్ సదస్సులో ఎగ్జిబిషన్ హాల్ నంబర్--5 వద్ద యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు నిరసన తెలపడం కలకలం సృష్టించింది. శుక్రవారం మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో పదుల సంఖ్యలో కార్యకర్తలు ఇక్కడికి చేరుకున్నారు. హఠాత్తుగా టీ-షర్టులు విప్పేసి తమదైన శైలిలో నిరసన వ్యక్తం చేశారు. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందానికి, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు ఆయా టీ--షర్టులపై ముద్రించి ఉన్నాయి.అంతేకాకుండా భారత ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఫొటోలు కూడా ఉన్నాయి.

# స్వామి వారి పటాలను అలా చూసి నిశ్చేష్టులమయ్యాం

తూర్పుగోదావరి జిల్లా ప్రజాప్రతినిధులు, కూటమి నేతలతో కలిసి ఆయన మాట్లాడారు. ఇప్పుడు కఠిన చర్యలు తీసుకోకపోతే భవిష్యత్‌లో ఈ తరహా ఘటనలు ఏ దేవుడి విషయంలో అయినా, ఏ మతం విషయంలో అయినా జరిగే అవకాశముందని మంత్రి దుర్గేష్ అన్నారు. సమాజంలో బాధ్యతాయుతమై స్థాయిలో ఉన్న మనమంతా ప్రత్యేక కార్యాచరణ తీసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. శాసన మండలిలో డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ తరపున ఒక బిల్లు ప్రవేశపెట్టే సమయంలో వైసీపీ సభ్యులు పోడియం వద్దకు వచ్చి బూట్లు, చెప్పులు వేసుకుని మరీ వెంకటేశ్వర స్వామి చిత్రపటాలను పట్టుకున్నారని మంత్రి దుర్గేష్ వివరించారు.“పవిత్రమైన దేవుడి పటాలను గాలిలో ఊపుతూ, ఆ తర్వాత వాటిని నిర్లక్ష్యంగా కిందకు విసిరివేయడం చూసి మేము నిశ్చేష్టులమయ్యాం. ఇది భక్తుల మనోభావాలను తీవ్రంగా గాయపరిచే చర్య” అని ఆయన మండిపడ్డారు. ఈ ఘటన యాదృచ్ఛికం కాదు, ముమ్మాటికీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్క్రీన్ ప్లే, డైరెక్షన్‌లోనే జరిగింది. గతంలో తిరుమల డిక్లరేషన్‌పై సంతకం చేయకపోవడం, లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడకం వంటి ఘటనలే దీనికి నిదర్శనమని స్పష్టం చేశారు. అంతే కాదు నాడు వారి హయాంలో ఇష్టం లేని వ్యక్తులను జైల్లో పెట్టించడం, వినతి పత్రాలు ఇవ్వడానికి ఆఫీసుకు వెళ్తే హౌస్ అరెస్ట్‌లు చేసి ఇంట్లో కూర్చోబెట్టడం, తప్పు లేకపోయినా ఏదో ఒక రకమైన కేసు బనాయించి ఇబ్బందులు పెట్టడం తదితర అప్రజాస్వామిక కార్యక్రమాలే మొదటి నుండి వైసీపీ వాళ్లు నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. వీటన్నింటిని వల్లే జగన్ ఒక నియంతగా పేరు తెచ్చుకున్నారని వివరించారు. ప్రస్తుతం శాసనమండలిలో వైసీపీ సభ్యులు బూట్లతో కలియుగ దైవం వెంకటేశ్వరస్వామి చిత్ర పటాలు పట్టుకున్నారన్న ఆధారాలు స్పష్టంగా ఉన్నా, సీనియర్ నాయకులైన బొత్స సత్యనారాయణ వంటి నేతలు వితండవాదం చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. అదే విధంగా తిరుమల శ్రీవారికి సతీసమేతంగా పట్టువస్త్రాల సమర్పణకు వెళ్లకుండా ఒక్కడే వెళ్తారని, తిరుమలలో గోవింద నామ స్మరణనే మారుమ్రోగాలన్న నిబంధనను ఉల్లంఘించి సాక్ష్యాత్తు వారి పిన్నితో జగన్ రక్షకా గోవింద అనిపించుకున్న దుర్మార్గాన్ని చూసామని మంత్రి దుర్గేష్ ఫైర్ అయ్యారు. వైసీపీకి ఏ రకమైన నమ్మకాలు లేవు. ఏదో రకంగా గలాట చేయడం పరిపాటి అయింది.. భగవంతుణ్ణి కించపరచమని జగన్ ఇచ్చిన ప్రోత్సాహమని స్పష్టమవుతోందన్నారు. జగన్‌కు ఎదుటివారిని గౌరవించే మనస్తత్వం లేదని మరోమారు స్పష్టమైందన్నారు.ఈ క్రమంలో వైసీపీ అనుసరిస్తున్న ఇటువంటి మతవిద్వేష, అప్రజాస్వామిక విధానాలను ఎండగట్టేందుకు కూటమి పక్షాన వారం రోజుల పాటు ప్రజల్లోకి వెళ్లి అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు.రాజ్యాంగంపై ప్రమాణం చేసిన వ్యక్తులు అన్ని మతాలను గౌరవించాల్సిన బాధ్యత ఉందని, కానీ వైసీపీ నేతలకు ప్రజాస్వామ్య విలువల పట్ల కనీస గౌరవం లేదని మంత్రి దుర్గేష్ విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు.. ప్రజలు ఇచ్చిన తీర్పును శిరసావహించాల్సిన బాధ్యత తమపై ఉంటుందన్నారు. సమాజమంతా కలిసి ఈ తరహా విధానాలను ఖండించాలని, నిర్దిష్టమైన ఆలోచన చేయకపోతే భవిష్యత్ ఆగమ్యగోచరంగా మారే అవకాశం ఉందని మంత్రి దుర్గేష్ దిశానిర్దేశం చేశారు. అది కోల్పోయే ప్రమాదం వస్తే ఎవరూ ఉపేక్షించవద్దన్నారు. సమాజంలో ఇటువంటి పోకడలను అరికట్టడానికి ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్ కార్యకర్తల నిరసన దిగ్భ్రాంతి కలిగించింది

సృష్టించిన గందరగోళంపై ఏపీ మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం, విచారం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ వేదికపై వారి ప్రవర్తన దిగ్భ్రాంతికి గురిచేసిందని తెలిపారు. ఏఐ రంగంలో ఎదుగుతున్న భారత్ శక్తిని ప్రపంచానికి చాటేందుకు ఉద్దేశించిన సదస్సులో ఇలాంటి ఘటనలు జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు.ఈ మేరకు లోకేశ్ ఒక ప్రకటన విడుదల చేశారు. “ఏఐ సూపర్ పవర్‌గా భారత్ ఎదుగుతున్న తీరును ప్రదర్శించేందుకు ఈ సదస్సు ఒక గొప్ప అవకాశం. అలాంటి ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ కార్యక్రమాన్ని రాజకీయ వేదికగా మార్చడం ద్వారా ప్రపంచం ముందు మనందరి ప్రతిష్ఠను తగ్గించారు. ఇది దిగ్భ్రాంతికరం, విచారకరం” అని లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు.భారతదేశం ఇంతకంటే మెరుగైన గౌరవానికి అర్హమైనదని ఆయన అభిప్రాయపడ్డారు. “మనం ఇలాంటి చిల్లర రాజకీయాలను పక్కనపెట్టి, ఆవిష్కరణలు, నైపుణ్యం ద్వారా దేశ నిర్మాణానికి ప్రాధాన్యత ఇద్దాం” అని లోకేశ్ పిలుపునిచ్చారు. దేశ ప్రతిష్ఠకు సంబంధించిన విషయాల్లో రాజకీయాలు చేయడం తగదని ఆయన హితవు పలికారు.ఢిల్లీలో నిన్న “ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026”లో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు సృష్టించిన గందరగోళంపై ఏపీ మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం, విచారం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ వేదికపై వారి ప్రవర్తన దిగ్భ్రాంతికి గురిచేసిందని తెలిపారు. ఏఐ రంగంలో ఎదుగుతున్న భారత్ శక్తిని ప్రపంచానికి చాటేందుకు ఉద్దేశించిన సదస్సులో ఇలాంటి ఘటనలు జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు.ఈ మేరకు లోకేశ్ ఒక ప్రకటన విడుదల చేశారు. “ఏఐ సూపర్ పవర్‌గా భారత్ ఎదుగుతున్న తీరును ప్రదర్శించేందుకు ఈ సదస్సు ఒక గొప్ప అవకాశం. అలాంటి ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ కార్యక్రమాన్ని రాజకీయ వేదికగా మార్చడం ద్వారా ప్రపంచం ముందు మనందరి ప్రతిష్ఠను తగ్గించారు. ఇది దిగ్భ్రాంతికరం, విచారకరం” అని లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు.భారతదేశం ఇంతకంటే మెరుగైన గౌరవానికి అర్హమైనదని ఆయన అభిప్రాయపడ్డారు. “మనం ఇలాంటి చిల్లర రాజకీయాలను పక్కనపెట్టి, ఆవిష్కరణలు, నైపుణ్యం ద్వారా దేశ నిర్మాణానికి ప్రాధాన్యత ఇద్దాం” అని లోకేశ్ పిలుపునిచ్చారు. దేశ ప్రతిష్ఠకు సంబంధించిన విషయాల్లో రాజకీయాలు చేయడం తగదని ఆయన హితవు పలికారు.టీటీడీకి నెయ్యి సరఫరా వివాదంపై శాసనమండలిలో వైసీపీ సభ్యులు చేసిన నిరసన తీవ్ర వివాదాస్పదమవుతోంది. వెంకటేశ్వర స్వామి ఫొటోలు, ప్లకార్డులు పట్టుకుని పోడియంను చుట్టుముట్టి నినాదాలు చేశారు.నిరసన అనంతరం శ్రీవారి ఫొటోలు ఉన్న ప్లకార్డులను టేబుళ్ల మీద పడేసి వెళ్లడాన్ని కూటమి నేతలు తీవ్రంగా ఖండిస్తున్నారు. తాజాగా ఈ వ్యవహారంపై మంత్రి నారా లోకేష్ సైతం ఘాటుగానే స్పందించారు. ఈ మేరకు లోకేష్ సోషల్ మీడియా వేదికగా ట్వీట్ పెట్టారు. “శ్రీవారికి చేసిన మహా పాపం కప్పిపుచ్చుకోవడానికి మహాపరాధం చేసావు జగన్.మీకు దేవుడంటే భక్తి లేదు, భయం లేదు. హిందువుల మనోభావాలంటే లెక్కేలేదు. మీ వైసీపీ ఎమ్మెల్సీలు బూట్లు, చెప్పులతో కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి చిత్రపటాలు పట్టుకుని మహాపరాధం చేశారు. అంతే కాకుండా కౌన్సిల్‌లో ప్రదర్శించిన శ్రీవారి ఫొటోలు అక్కడే విసిరేసి వెళ్ళిపోవడం క్షమించరాని పాపం. వెంకన్నతో పెట్టుకోవద్దు జగన్’ అని నారా లోకేష్ హెచ్చరించారు .రాహుల్‌గాంధీ ఆరోపించారు. ఈ వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తంచేస్తూ ఆరెస్సెస్ కేసు వేసింది.మహారాష్ట్రలోని భివాండీ కోర్టులో ఈ కేసు విచారణ జరిగింది. జరిగిన విచారణకు రాహుల్‌గాంధీ స్వయంగా కోర్టుకు హాజరయ్యారు. ఈ క్రమంలో న్యాయస్థానం ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. 2014 లోక్‌సభ ఎన్నికల సందర్భంగా మహారాష్ట్రలోని సోనాలే గ్రామంలో జరిగిన ర్యాలీలో రాహుల్ గాంధీ పాల్గొన్నారు. అక్కడ ఆయన మాట్లాడుతూ.. ఆరెస్సెస్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు.మహాత్మాగాంధీ హత్య వెనుక సంఘ్ హస్తం ఉందని రాహుల్‌గాంధీ ఆరోపించారు. దాంతో రాహుల్ వ్యాఖ్యలు ఆర్ఎస్ఎస్ ప్రతిష్ఠను దెబ్బతీసేలా ఉన్నాయని పేర్కొంటూ.. అప్పట్లో సంఘ్ కార్యకర్త రాజేష్ కుంటే మేజిస్ట్రేట్ కోర్టులో ఫిర్యాదుచేశారు.

# రాజకీయాల్లో బూతులు మాట్లాడేవారిని ప్రోత్సహించకూడదు

మానవ సంబంధాలు మంటగలిసి పోతాయోమోనని భయమే స్తోందని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆవేదన చెందారు .ప్రస్తుత పరిస్థితుల్లో ఏఐ అనే మాట వింటేనే వణుకుపుడుతోందన్నారు. విద్వేషాలు రెచ్చగొట్టకుండా ఏఐను కట్టడి చేయాల్సిన అవసరం ఉందన్నారు. విజయవాడలోని పర్వతనేని బ్రహ్మయ్య సిద్ధార్థ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో నిర్వహించిన పూర్వవిద్యార్థుల సంఘం స్వర్ణోత్సవ సంబరాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. తనకు కృత్రిమ మేథస్సు లేదన్నారు. ఏఐ ఉండకూడదని తాను చెప్పను కానీ.. దానివల్ల వైట్ కాలర్ జాబ్స్ పోకుండా జాగ్రత్త పడాల్సిన అవసరం ఉందని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. విలువలతో కూడిన కృత్రిమ మేథస్సును అందించాలని సూచించారు. భవిష్యత్తులో అనేక రంగాల్లో చాలా ఉద్యోగాలు పోతాయని, దీనిగురించి మాట్లాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు.అంతర్జాతీయ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని కీలక వ్యాఖ్యలు చేశారు. పూర్వీకులు మనకు అందించిన సంప్రదాయాలను మనం మన భావితరాలకు అందించాలని విద్యార్థులకు సూచించారు. తెలుగు భాష గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పాలని , మన కట్టు.. బొట్టులకు ప్రాధాన్యమివ్వాలని తెలిపారు. కులం కన్నా గుణం మిన్న అని పెద్దలు ఊరికే చెప్పలేదని, డిగ్రీల కంటే పరిజ్ఞానమే ముఖ్యమన్నారు. ఇక రాజకీయాల్లో బూతులు మాట్లాడే వ్యక్తుల్ని ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రోత్సహించకూడదన్నారు. అలాంటివారిని సమాజం బహిష్కరిం చాలని హితవుపలికారు. తల్లిదండ్రులు కూడా పిల్లలతో ఎక్కువ సమయం గడపాలని, గూగుల్, రీల్స్ కు ప్రాధాన్యం తగ్గించి మంచి సమాజ నిర్మాణానికై మనమంతా కృషి చేయాలని పేర్కొన్నారు. కృత్రిమ మేధ(ఏఐ)ని అదుపుచేసి ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. ఏఐ వస్తే మానవ సంబంధాలు మంటగలిసిపోతాయేమోననే భయం తనకు ఉందని అన్నారు. విద్వేషాలు రెచ్చగొట్టేలా ఉండకుండా ఏఐని కట్టడి చేయాల్సి ఉందని అన్నారు. విజయవాడలోని పర్వతనేని బ్రహ్మయ్య సిద్ధార్థ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగిన పూర్వ విద్యార్థుల సంఘం స్వర్ణోత్సవ సంబరాల్లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, దేశాన్ని, మాతృభాషను, చదువుకున్న విద్యా సంస్థను, గురువులను మరిచిపోకూడదని అన్నారు. మన కట్టు, బొట్టుకు ప్రాధాన్యత ఇవ్వాలని, తెలుగు భాష గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలని అన్నారు. యువత పరిశోధనలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సామాజిక అంశాలపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. మన పూర్వీకులు మనకు అందించిన సంప్రదాయాలని భావితరాలకు అందించాలని వ్యాఖ్యానించారు.భారత్ విశ్వగురువు అయినప్పటికీ ఏ దేశం మీదా దండయాత్ర చేయలేదని గుర్తు చేశారు. భారత్ సత్తాను ప్రపంచ వేదికల మీద మన వారు చాటుతున్నారని ప్రశంసించారు. కులం కంటే గుణం మిన్న అనే విషయాన్ని అందరూ గుర్తించాలని అన్నారు. డిగ్రీల కంటే పరిజ్ఞానం ముఖ్యమని వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సాంకేతికతకు ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు.భవిష్యత్తులో చాలా రంగాల్లో ఉద్యోగాలు పోయే అవకాశం ఉందని, దీని గురించి మాట్లాడాల్సిన అవసరం ఉందని వెంకయ్యనాయుడు అభిప్రాయపడ్డారు. రాజకీయాల్లో నాయకులు బూతులు విపరీతంగా మాట్లాడుతు న్నారని, గత ఎన్నికల్లో బూతులు మాట్లాడిన వారు ఓడిపోయారని వెల్లడించారు. సమాజం కూడా అలాంటి వాళ్లను బహిష్కరించాలని హితవు పలికారు. రామాయణాన్ని అన్ని పాఠ్యపుస్తకాల్లో పొందుపరచాలని అన్నారు.తల్లిదండ్రులు, ఇంట్లోని పెద్దలు తమ పిల్లలకు ఎక్కువ సమయం కేటాయించాలని వెంకయ్యనాయుడు సూచించారు. విద్యార్థులు, యువత ప్రతి దానికి గూగుల్ మీద ఆధారపడుతున్నారని, కానీ వారు దీనిని పక్కన పెట్టి బుర్రకు పని చెప్పాలని సూచించారు.ఇందాపూర్ డెయిరీకి, హెరిటేజ్ సంస్థకు ఎలాంటి సంబంధం లేదని గత రెండు రోజులుగా తాను స్పష్టంగా సమాధానం ఇస్తున్నప్పటికీ, అదే అంశాన్ని పట్టుకుని సభా సమయాన్ని వృథా చేయడం దుర్మార్గమని అచ్చెన్నాయుడు అన్నారు. ముఖ్యంగా మండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణను ఉద్దేశించి, “చీజ్ ప్యాకెట్లను చూపిస్తూ నెయ్యి ప్యాకెట్లు అంటూ ప్రజలను మోసం చేస్తున్నారు. మీకు చీజ్‌కు, నెయ్యికి మధ్య తేడా కూడా తెలియదా?” అని ఎద్దేవా చేశారు.

# సిసి డ్రైనేజ్ పనులను ప్రారంభించిన గ్రామ పాలకవర్గ సభ్యులు



ఆర్మూర్,**ఫిబ్రవరి 23 (హంస కలంన్యూస్):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని సుంకేట్ గ్రామంలో సోమవారం రోజున స్థానిక సర్పంచ్ మాక్లూర్ వనజ నర్సా గౌడ్ అలియాస్ అబ్బాస్ గౌడ్, ఉప సర్పంచ్ ఆకుల రాజేష్, వార్డు సభ్యులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.సీ. గంగాధర్, కార్యదర్శి, కారోబార్ నూతన సీసీ డ్రైనేజీ నిర్మాణం పనులకు పూజా కార్యక్రమాలు నిర్వహించి, భూమి పూజ చేసి నూతన పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతన జి.పి. పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ, గత రెండేళ్లుగా గ్రామాలలో ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో గ్రామాలు అభివృద్ధిలో కుంటూ పడ్డాయని, సీఎం రేవంత్ రెడ్డి గ్రామాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించడంతో, మళ్లీ గ్రామాలలో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని వారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో, బాల్కొండ ఇన్చార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సునీల్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని ఆదర్శ అభివృద్ధి పథంలో తీసుకు వెళ్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుదీర్ నాయక్, పలువురు కాంగ్రెస్ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# వంజరులను ఎస్టీ జాబితాలో చేర్చాలి...



కమ్మర్పల్లి మండల **ఫిబ్రవరి 23 (హంసకలంన్యూస్):** బంజారా కులస్తులను అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఎస్టీ జాబితాలో చేర్చాలని గ్రామ ఉపసర్పంచ్ బాలే రావు శంకర్, వంజరి సంఘం అధ్యక్షులు అమంద అశోక్, కార్యదర్శి గడ్డం మహేష్, మాజీ వైస్ ఎంపీపీ కాలేరు శేఖర్, మాజీ ఉప సర్పంచ్ పేరం లింబాద్రి, కొండ నరేష్, బాలే రావు ప్రశాంత్, రమేష్ లు అన్నారు. సోమవారం రోజున నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్పల్లి మండలంలోని కోన సముందర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు అదే గ్రామానికి చెందిన వంజరి కార్యవర్గ సభ్యులు, కుల సంఘ సభ్యులు, సంఘ సభ్యులు నల్ల బ్యాడ్జీలు పట్టుకొని, బ్యాడ్జీలు ధరించి జి.పి.ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పలువురు వంజర కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ, వంజర కులస్తులను 1977 సంవత్సరం హయాంలో 245 జీవో ద్వారా వంజరి కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చడం జరిగిందని వారు పేర్కొన్నారు. రెండు సంవత్సరాలు గడవకముందే చిన్నారెడ్డి ప్రభుత్వ హయాంలో ఫిబ్రవరి 23న, జి. ఓ.నంబర్ 44 ద్వారా యధావిధిగా వంజరి కులస్తులను బిసి కులాల జాబితాలో మళ్ళీ మార్చి తమకు అన్యాయం చేశారని వారు అన్నారు. దీంతో తమ వంజరి కులానికి చెందిన విద్యార్థులు విద్య, ఉద్యోగం, రిజర్వేషన్ల అమలులో అన్యాయం జరిగిందన్నారు. ఫిబ్రవరి 23న బ్లాక్ డే గుర్తించి వంజరి కులస్తులు మళ్లీ బీసీ నుండి ఎస్టీ జాబితాలోకి చేర్చాలంటూ నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. వంజరి కులస్తుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జీవో నంబర్ 44 తొలగించి, ప్రస్తుత రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్. టి. జాబితాలో చేర్చి వంజరీ కుల సంఘాల సభ్యులకు, యువకులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

# విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నుల బహుకరణ



కమ్మర్పల్లి మండల **ఫిబ్రవరి 23 (హంస కలంన్యూస్):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్ పల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం రోజున జగన్ యువసేన ఆధ్వర్యంలో ఉప్పులూరుకు చెందిన అవారి సుభాష్ నాయకత్వంలో, ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను , పెన్నులను జగన్ యువసేన నాయకులు బహుకరించారు. ఈ సందర్భంగా జగన్ యువసేన నాయకులు ఆవారి సుభాష్ మాట్లాడుతూ, ఈనెల 25 నుంచి జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షల కోసం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు జగన్ యువసేన ద్వారా పరీక్ష ప్యాడ్స్ లను, పెన్నులను అందజేయడం జరిగింది అని, అదేవిధంగా పరీక్షల్లో బాగా రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణులై కళాశాలకు, తల్లిదండ్రులకు, కమ్మర్ పల్లి మండలానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని వారు కోరారు. అదేవిధంగా వచ్చే విద్యా సంవత్సరానికి కళాశాలకు 20 డ్యూయల్ డెస్క్ బెంచ్ లు ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జగన్ యువసేన నాయకులు సాజిద్, అమీర్, రాజకుమార్, దిలీప్ , మహేష్, అనిరుద్, అఖిలేష్, చోటు, నితీష్, అజయ్, రాజేష్, సాయి తేజ ,అరవింద్ ,సందీప్, అక్షయ్ పాల్గొన్నారు. కళాశాల విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నుల వితరణ చేసినందుకు కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ మధు కుమార్, అధ్యాపకులు వైష్ణవి, వెంకటేష్, గంగాధర్, గంగారాం మహేందర్, శ్రీహరి, మురళీకృష్ణ,ఆనంద్ , అనుదీప్ స్వాతి, సుమతి , హర్షిత లు వైయస్ జగన్ యువసేన సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఐ.యల్.పి.ఏ మహిళ న్యాయవాదుల సదస్సు జయప్రదం చేయండి...!




భద్రాద్రి కొత్తగూడెం **ప్రతినిధి, ఫిబ్రవరి 23 (హంస కలంన్యూస్):** ఫిబ్రవరి 28 న హైదరాబాద్ లో జరిగే ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఐ.యల్.పి.ఏ తెలంగాణ రాష్ట్ర మహిళా న్యాయవాదుల సదస్సు ను జయప్రదం చేయాలని ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు సాధనాల భానుప్రియ, మహమ్మద్ సాదిక్ పాషా, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జనపరెడ్డి గోపి కృష్ణ ప్రసంగిస్తు మహిళా న్యాయవాదులకు వృత్తి నైపుణ్యం లో శిక్షణతో పాటు, న్యాయవాదుల సమస్యలు పరిష్కరం కోసం తీస్కునే చర్యలు గురించి చర్చించి నిర్మాణాత్మక నిర్ణయలు తీస్కోవడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి సితక్క ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని, ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షురాలు సుజాత ఛౌడంటే తో పాటు జాతీయ, రాష్ట్ర స్థాయి లో ప్రముఖ మహిళా న్యాయవాదులు పాల్గొని ప్రసంగించనున్నారని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ భాధ్యులు ఆడపాల పార్వతి, మల్లెల ఉషా రాణి, కాకటి నీలివేణి, గుమ్మడి శాంత, లక్ష్మి సరిత, బేబి షామిలి, నకిరేకంటి ఉమా, న్యాయవాదులు రేపాక మనోరమా, కాటబోయిన స్వర్ణలత, నాగ శ్రావంతి, ఇందిరా ప్రియదర్శిని, తదితరులు పాల్గొన్నారు.

# పాత పాల్వంచ ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తాం...!

### 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి

### భర్త కొత్వాల తోపాటు పాత పాల్వంచలో విస్తృతంగా పర్యటించిన విమలాదేవి



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, **ఫిబ్రవరి 23 (హంస కలంన్యూస్):** పాత పాల్వంచ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు - రోడ్లు, డ్రైన్లు, పారిశుద్యం, మంచి నీటి సరఫరా, స్ట్రీట్ లైటింగ్ వంటి వసతులు కల్పనకు కృషి చేస్తానని 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి అన్నారు. తన భర్త రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తో కలిసి పాత పాల్వంచలోని రజక బజార్, ముదిరాజ్ బజార్ లలో విమలాదేవి విస్తృతంగా పర్యటించారు.శానిటేషన్, ఎలక్ట్రికల్, వాటర్ సప్లై, మిషన్ భగీరథ సిబ్బందితో పర్యటించి, ప్రజా సమస్యల పరిష్కారానికై సమాలోచనలు జరిపారు.ఈ సందర్భంగా విమలాదేవి మాట్లాడుతూ తానెప్పుడూ ప్రజాసమస్యల పరిష్కారానికై ముందుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ, వార్డ్ ఆఫీసర్ చందార్కార్, కాంగ్రెస్ నాయకులు వాసుమల్ల సుందర్ రావు, సయ్యద్ యాకుబ్, నిమ్మల మల్లిఖార్జున్, షేక్ ఖాజామియా, షేక్ కరీం, నిమ్మల వెంకట్రావు, పెంకి శ్రీను, ధర్మరాజుల రమేష్, డీవీ, సయ్యద్ వజిర్, ధర్మరాజుల సాయిబాబు, ముదిగొండ శ్రీను, ప్రభాకర్, ముదిగొండ నాగేశ్వరరావు, కుసుమరాజుల సరవయ్య, కుసుమరాజుల కృష్ణ, బూసి శ్రీను, తిరుమలరావు, కిషోర్, యడ్ల ముత్యం, నిమ్మల గోపాలకృష్ణ, నిమ్మల పురుషోత్తమ్, సాంబశివరావు, ఉషా కిరణ్, నిమ్మల మోహన్, బొడ్డు రాములు, బొందిల బాలు, షేక్ యాకుబ్, బండారు తేజ, బొమ్మకంటి సంపత్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను, అధ్యాపక బృందాన్ని అభినందించిన జి. పి. పాలకవర్గ సభ్యులు, ఎంపీడీవో





ఆర్మూర్, **ఫిబ్రవరి 23 (హంస కలంన్యూస్):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం తిమ్మాపూర్ గ్రామంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసిన జాతీయ సేవా పథకం కింద మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు, ప్రిన్సిపాల్,టి. పెద్దన్న, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి, మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మర్రిపల్లి భూపతి, అధ్యాపక బృందాన్ని సోమవారం రోజున వారం రోజులపాటు తిమ్మాపూర్ గ్రామంలో మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు, అధ్యపక బృందం సభ్యులు, జాతీయ సేవా పథకం కింద గ్రామంలో పలు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించి, ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మోర్తాడ్ మండల ఎంపీడీవో,తిరుమల, స్థానిక సర్పంచ్ పుప్పల నరేష్, ఉప సర్పంచ్ తుపాకుల సదానందం గౌడ్, వార్డు సభ్యులు, కార్యదర్శి మైపాల్, కారోబార్ సుదర్శన్ లు జాతీయ సేవా పథకంలో సేవా కార్యక్రమాలు నిర్వహించిన విద్యార్థులను, అధ్యాపక బృందాన్ని సన్మానించి, అభినందించి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో తిరుమల, మండల ఎం.పీ.ఓ.శ్రీధర్,స్థానిక సర్పంచ్ ఉప్పల నరేష్, ఉప సర్పంచ్ సదానందం గౌడ్ లు మాట్లాడుతూ, మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో విద్యార్థులు, జాతీయ సేవా పథకంలో అధ్యాపకులు, కార్పొరేట్ కళాశాలలకు దీటుగా విద్యార్థులకు విద్యాబోధన చేయడమే కాకుండా, క్రీడలలో రాణించేలా కృషి చేస్తూ, మరోపక్క జాతీయ సేవా పథకం కింద విద్యార్థులు గ్రామాలలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని, జిల్లాలోని కళాశాలలకు మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కళాశాల ఆదర్శంగా నిలిచిందని అన్నారు. జాతీయ సేవ పథకంలో ఎన్ఎస్ఎస్ సమాజా సేవలో చిత్తశుద్ధితో కృషి చేయడం చిత్తశుద్ధితో గ్రామాలను అందంగా తీర్చిదిద్దడం ప్రోగ్రాం ఇన్చార్జి అధికారి, ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు దిగ్విజయంగా రాణించడం పట్ల వారు ప్రశంసలు కురిపించారు. ప్రోగ్రాం అధికారి మరిపల్లి భూపతి మాట్లాడుతూ, మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకంలో పలు గ్రామాలలో ఇప్పటివరకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. తిమ్మాపూర్ గ్రామాన్ని ఎన్ఎస్ఎస్ విద్యార్థులు వారం రోజులపాటు వాలంటీర్లుగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రత, పారిశుద్ధ్యం గ్రామంగా తీర్చిదిద్దునందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులు విద్యా, క్రీడల లో రాణిస్తూ, సమాజ సేవను గ్రామాలలో చేయడం వల్ల విలువలను పెంపొందించడం జరుగుతుందని, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగి మరింత సేవా కార్యక్రమాలు అందించాలని వారు కోరారు. సేవలందించిన విద్యార్థులకు, అధ్యాపక బృందానికి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.

# రూ.1.98కోట్ల విలువైన సంక్షేమ చెక్కులు అందించిన ఎమ్మెల్యే...!

### ప్రతి పేదకుటుంబానికి సంక్షేమ ఫలాలు అందాలి

### పేద ఇంటి ఆడబిడ్డలకు ప్రభుత్వ భరోసా అభినందనీయం

### ఆపదలో ఉన్నవారికి అండగా సీఎం రిలీఫ్ ఫండ్

### అభివృద్ధి, ప్రజా సంక్షేమంకోసం నిరంతరం కృషిచేస్తున్నా

### కార్పొరేషన్ ఫలితం అభివృద్ధిపై ప్రజలు ఇచ్చిన తీర్పుకు నిదర్శనం

### కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, **ఫిబ్రవరి 23 (హంస కలంన్యూస్):** నియోజకవర్గ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా,పేద వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ సభ్యులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సోమవారం భారీ ఎత్తున సంక్షేమ ఫలాలను పంపిణీ చేశారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కొత్తగూడెం టౌన్, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్ మండలాలకు చెందిన 168 మంది లబ్ధిదారులకు రూ. 1.68 కోట్ల విలువైన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆయన స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ.. పేద కుటుంబాల్లో ఆడబిడ్డల పెళ్లిళ్ల భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాలను అమలు చేస్తోందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నియోజకవర్గ పరిధిలో ఒకే దఫాలో పెద్దమొత్తంలో 307 మందికి కల్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులు మంజూరుకావడం హర్షణీయమన్నారు. అనంతరం, అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతూ చికిత్స పొందిన 72 మంది బాధితులకు రూ. 30.75 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కూడా అందజేశారు. ప్రజాపక్షం వహించే నాయకుడిగా, నియోజకవర్గంలోని ప్రతి పేదవాడికి ప్రభుత్వ సాయం అందే వరకు నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారమే తన తొలి ప్రాధాన్యతని, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా పారదర్శకంగా పథకాలను అందజేస్తున్నామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, డిప్యూటీ మేయర్ లలితకుమారి, తహసీల్దార్లు పుల్లయ్య, కృష్ణప్రసాద్, నాగరాజు, కార్పొరేటర్లు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్ముడుపోయేటోడు ఒకడు.. కొనేటోడు ఒకడు.. అంతా నాటకం!”

### నడిగడ్డ హక్కుల పోరాట సమితి చైర్మన్ ,గొంగళ్ల రంజిత్ కుమార్









**ఫిబ్రవరి 23 (హంస కలంన్యూస్):** గద్వాల జిల్లా కేంద్రంలో, ఈరోజు నిర్వహించిన, సంఘర్షణ సభలో, మాట్లాడుతూ...బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య నడుస్తున్న 'రాజకీయ వ్యభిచారాన్ని' గద్వాల గడ్డపై యువ నేత గొంగళ్ల రంజిత్ కుమార్ సభలో ఆయన మాట్లాడుతూ బట్టబయలు చేశారు. రైతు సంఘర్షణ సభలో ఆయన ప్రసంగిస్తూ, అటు అధికార కాంగ్రెస్ పార్టీని, ఇటు పతనమవుతున్న బీఆర్ఎస్‌ను తనదైన శైలిలో చీల్చి చెండాడారు. సిగ్గులేని ఫిరాయింపులు: “బహిరంగ సభల్లో కాంగ్రెస్ గుర్తుకు ఓటేయమని అడుగుతారు.. కట్ చేస్తే, స్పీకర్‌కు మాత్రం మేము బీఆర్ఎస్ లోనే ఉన్నామని లేఖలు ఇస్తారు. ఇంతకంటే దిగజారుడు రాజకీయం ఇంకెక్కడైనా ఉంటుందా?” అని రంజిత్ కుమార్ మండిపడ్డారు.

**ఆ 'టెక్నికల్' దొంగతనం ఏంది?:** పార్టీలు మారి భజన చేస్తున్న ఎమ్మెల్యేలు, టెక్నికల్‌గా తాము ఇంకా బీఆర్ఎస్ లోనే ఉన్నామని, తమ జీతం నుంచి పార్టీ ఫండ్ వెళ్తోందని చెప్పడం పెద్ద జోక్ అని ఎద్దేవా చేశారు. “తీసుకోవడానికి బీఆర్ఎస్ వాళ్లకు సిగ్గుండాలి.. ఇయ్యడానికి మీకు సిగ్గుండాలి” అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

**చేతగాని కేసీఆర్, కేటీఆర్:** పదిమంది ఎమ్మెల్యేలు పార్టీ వీడితే, కనీసం వారిని సస్పెండ్ చేసే దమ్ము కూడా కేసీఆర్, కేటీఆర్‌లకు లేదని విమర్శించారు. గద్వాల జిల్లాకు వచ్చి కార్యకర్తలకు భరోసా ఇచ్చే ధైర్యం వారికి లేదని, కేవలం డ్రామాలకే పరిమితమయ్యారని ధ్వజమెత్తారు.

**70 ఏళ్ల కుటుంబ పాలనకు చరమగీతం:** ఈ ప్రాంతంలో ఏడు దశాబ్దాలుగా అత్తా, మామ, అల్లుడు అంటూ ఒకే కుటుంబం పెత్తనం చేస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీలను అణచివేసిందని.. ఈ దోపిడీకి అంతం పలికే రోజులు దగ్గరపడ్డాయని హెచ్చరించారు.

**గొంగళ్ల రంజిత్ కుమార్ పంచ్:** “ఒకడు అంగట్లో ఎమ్మెల్యేలను పెడితే.. ఇంకొకడు వేలం పాట పాడి కొంటున్నాడు. మధ్యలో ప్రజలను వెర్రి వెంగళప్పలను చేస్తున్నారు. మీ డ్రామాలన్నీ పక్కన పెట్టండి, గద్వాల ప్రజలు మీ కపట ప్రేమను కనిపెట్టేశారు.

# నాగర్ కర్నూల్ కుమ్మెర గ్రామంలోని జాతరలో,జరిగిన ఘటన అత్యంత దుర్మార్గం

### బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, నాగర్ దొడ్డి వెంకట్రాములు,

### జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య.







**ఫిబ్రవరి 23 (హంస కలంన్యూస్):** గద్వాల జిల్లా కేంద్రంలో, రజక సంఘం, మాజీ కౌన్సిలర్ రజక జయశ్రీ నరసింహులు గారి ఆధ్వర్యంలో కలెక్టర్ రేట్ వరకు భారీగా చేపట్టిన నిరసన ర్యాలీకి మద్దతుగా,జోగులాంబ గద్వాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ పక్షనా మద్దతు తెలిపిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య, చాకలి కులానికి చెందిన వారిని గుడిలోకి వెళ్ళానియ్యకుండా దాడి చేసి పసిబిడ్డను కాలితో తన్ని చంపిన నిందితులపై ఎందుకు మర్డర్ కేసు నమోదు చేయలేదు అని డిమాండ్ చేసారు. ఈ ఘటన చాలా దురదృష్టకరం సమాజం తలదించుకునే ఘటన మరణించిన పచ్చిపాపకు నివాళులు అర్పిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి. ఈ సందర్భంగా బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, కురువ పల్లయ్య మాట్లాడుతూ. నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న స్వామి జాతరలో అకారణంగా చాకలి చంద్రకళ మహిళా కుటుంబం పైన దాడి చేసి పాప కారణానికి కారకులైన 8 మంది కాంగ్రెస్ గుండాల పైన మర్డర్ కేసు నమోదు చేసి తక్షణమే రిమాండ్ చేయాలని అని అన్నారు. అధికార బలం కులాహంకారంతో కాంగ్రెస్ సర్పంచ్ తో పాటు అతని వర్గీయులు దాడి చేయడం చాలా అత్యంత బాధాకరం అని అన్నారు. కాంగ్రెస్ పాలనఅంటే నే అరాచకం. బాధ్యుల పట్ల రక్షణ కల్పించాల్సిన పోలీసు వ్యవస్థనే ఇంతవరకు నిందితులను పై మర్డర్ కేసు నమోదు చేయకపోవడం అంటే కాంగ్రెస్ నాయకులకు వత్తాసు పలకడమే అని అన్నారు. పోలీస్ వ్యవస్థ పైన ప్రజలకు సామాన్యులకు ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాధ్యుల పట్ల న్యాయం చేయాలని అన్నారు. తక్షణమే మరణించిన పసిపాపకు కాంగ్రెస్ ప్రభుత్వం 25 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని మరియు ఆ కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు పార్టీల నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**ఫిబ్రవరి 23 (హంస కలంన్యూస్):** జోగులాంబ గద్వాల జిల్లా,మార్చి 14వ తేదీ నుంచి ఏప్రిల్ 16 వరకు నిర్వహించు పదో తరగతి పబ్లిక్ పరీక్షలను,ఎలాంటి సమస్యలు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని, జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణపై, సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత జిల్లా స్థాయి అధికారులతో,సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బి. ఎం. సంతోష్ మాట్లాడుతూ. జిల్లావ్యాప్తంగా 40 పరీక్ష కేంద్రాల్లో, మొత్తం 8110 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. ప్రశ్నాపత్రాలను కలెక్టరేట్ స్ట్రాంగ్ రూమ్ నుంచి జిల్లాలోని 9 పోలీస్ స్టేషన్లకు,పంపించి అక్కడి నుంచి పరీక్షా కేంద్రాలకు తరలించేందుకు నాలుగు రూట్లను ఏర్పాటు చేశామని, పటిష్ట పోలీస్ బందోబస్తు నియమించాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ తరఫున ప్రతి పరీక్ష కేంద్రంలో ప్రాథమిక చికిత్స తో పాటు, అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలన్నారు. విద్యార్థులు నిర్దేశిత సమయంలోగానే తమ పరీక్ష కేంద్రాలకు చేరుకునేందుకు ఆర్టీసీ తరఫున అదనపు బస్సులను నడిపేందుకు కృషి చేయాలన్నారు. వేసవిలో విద్యుత్ డిమాండ్ అధికంగా ఉంటుండడంతో పరీక్షా కేంద్రాల్లో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. తపాలా, ట్రెజరీ, మున్సిపల్, రెవెన్యూ, రవాణా శాఖ అధికారులు కూడా పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు పూర్తిస్థాయిలో సహకరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, అదనపు ఎస్పీ శంకర్, డీఈవో విజయలక్ష్మి, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.








## బాలకృష్ణ మూవీలో స్వింగ్ జరా సర్‌ప్రైజ్...!

అఖండ 2

సినిమా ప్రమోషన్ కార్యక్రమాలు పూర్తయిన తర్వాత పూర్తి స్థాయిలో ఆ సినిమాను ప్రారంభించాలని భావిస్తున్నారు. నందమూరి బాలకృష్ణ గత రెండు మూడు సంవత్సరాలుగా ఫుల్ ఫామ్‌లో ఉన్నారు. ఆయన నుంచి వచ్చిన సినిమా మినిమం గ్యారెంటీ అన్నట్లుగా ఉంటుంది అని అభిమానులు చాలా ఆనందంగా కామెంట్స్ చేస్తూ ఉన్నారు. బాలకృష్ణ గత చిత్రం డాకు మహారాజ్ కి మంచి స్పందన వచ్చింది. ఆ సమయంలో ఉన్న పరిస్థితుల కారణంగా సినిమా ఆశించిన స్థాయిలో వసూళ్లు నమోదు చేయలేక పోయింది. కానీ 2025 కి మంచి స్టార్టింగ్‌ను డాకు మహారాజ్ ఇచ్చిందని, కచ్చితంగా ఫ్యాన్స్ మూవీ అంటూ ఆ సినిమా గురించి రిపోర్ట్ వచ్చింది. 2025లోనే అఖండ 2 సినిమాతో బాలకృష్ణ రాబోతున్నాడు. అనుకోని కారణాల వల్ల ఆలస్యం అవుతూ వచ్చిన డాకు మహారాజ్ సినిమాను డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు. ఇప్పటికే ప్రమోషన్ కార్యక్రమాలు మొదలు పెట్టిన విషయం తెల్సిందే. పాపం శ్రద్ధా... విఠాబాయి కోసం చాలా కష్టం గోపీచంద్ మలినేని దర్శకత్వంలో బాలకృష్ణ... మరో వైపు బాలకృష్ణ తన తదుపరి సినిమాకు సంబంధించి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం జరిగింది. తనకు హిట్ ఇచ్చిన దర్శకుడు గోపీచంద్ మలినేని దర్శకత్వంలో బాలకృష్ణ తదుపరి సినిమాకు రెడీ అవుతున్నాడు. అఖండ 2 సినిమా ప్రమోషన్ కార్యక్రమాలు పూర్తయిన తర్వాత పూర్తి స్థాయిలో ఆ సినిమాను ప్రారంభించాలని భావిస్తున్నారు. ఇప్పటికే కొన్ని కీలక సన్నివేశాల చిత్రీకరణ జరిగినట్లు సమాచారం అందుతోంది. ఇటీవల సినిమా గురించి అధికారిక ప్రకటన రావడంతో అభిమానులు ఫుల్ ఖుషీగా ఉన్నారు. బాలకృష్ణను జనాలు ఎలాగైతే చూడాలి అనుకుంటారో గోపీచంద్ మలినేని అలాగే చూపిస్తాడు అనే నమ్మకం ఫ్యాన్స్ వ్యక్తం చేస్తున్నారు. ఈసారి ఒక పీరియాడిక్ మూవీ అని, చారిత్రాత్మక మూవీ అంటూ వార్తలు వస్తున్నాయి. ఇప్పటి వరకు మేకర్స్ నుంచి ఆ విషయమై ఎలాంటి క్లారిటీ మాత్రం రాలేదు. రామ్ తో రూమర్లు.. ఫుల్ క్లారిటీ ఇచ్చిన భాగ్యశ్రీ బాలకృష్ణ అఖండ 2 సినిమా రిలీజ్... ఇటీవలే బాలకృష్ణ, గోపీచంద్ మలినేని కాంబోలో రూపొందుతున్న సినిమాలో నయనతార రాణి పాత్రలో కనిపించబోతుంది అంటూ ప్రకటన వచ్చింది. బాలకృష్ణతో మరోసారి నయనతార సినిమా చేసేందుకు సైన్ చేయడంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమయంలో ఈ సినిమా కోసం తమన్నాతో సంప్రదింపులు జరుపుతున్నారనే వార్తలు వస్తున్నాయి. బాలయ్య సినిమాలో మాస్ ఆడియన్స్ కోసం ఐటెం సాంగ్‌ను పెట్టడం చాలా కామన్ విషయం. ఇప్పుడు బాలయ్య, గోపీచంద్ కాంబో మూవీలో వచ్చే ఐటెం సాంగ్ లో తమన్నాను నటింపజేసే విధంగా చర్చలు నడుస్తున్నాయట. ఈ మధ్య కాలంలో తమన్నా ఐటెం సాంగ్స్ కి మంచి స్పందన లభిస్తోంది. ముఖ్యంగా ఆమె నర్తించిన ఐటెం సాంగ్స్ ఉన్న సినిమాలు భారీ విజయాన్ని సొంతం చేసుకుంటున్నాయి. అందుకే బాలయ్య 111 సినిమాలో ఐటెం సాంగ్‌కు ఆమెను ఎంపిక చేస్తారని తెలుస్తోంది. ఆడియన్స్ ఆ అతినే కోరుకుంటున్నారు తమన్నా ఐటెం సాంగ్ కి ఓకే గతంలో ఎన్టీఆర్ మూవీ జై లవకుశ లో స్వింగ్ జరా అంటూ తమన్నా చేసిన సందడి అంతా ఇంతా కాదు. ఆ మధ్య జైలర్ సినిమాలో ఈమె కావాలా అంటూ చేసిన డాన్స్ ను ఇంకా కూడా ప్రేక్షకులు గుర్తు చేసుకుంటూనే ఉన్నారు. ఇంకా స్త్రీ 2, అరణ్మయి 4, అల్లుడు శ్రీను, కేజీఎఫ్ ఇలా పలు సినిమాల్లో తమన్నా ఐటెం సాంగ్ చాలా స్పెషల్‌గా నిలిచింది. ఇతర భాషల సినిమాలు, సిరీస్‌లతో బిజీగా ఉన్న తమన్నా ఇప్పటి వరకు బాలకృష్ణతో స్క్రీన్ షేర్ చేసుకోలేదు. సీనియర్ హీరోలు అందరితో సినిమాలు చేసిన ఈమె ఇప్పుడు మొదటి సారి బాలకృష్ణతో స్టెప్స్ కి రెడీ అవుతోంది. ఈ సినిమా వచ్చే ఏడాది ద్వితీయార్థం ఆరంభంలోనే విడుదల చేసే విధంగా ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం అందుతోంది. బాలకృష్ణ, నయనతార హిట్ కాంబోగా పేరుంది, ఇక తమన్నా ఐటెం సాంగ్ తో మాస్ కి పిచ్చెక్కడం ఖాయం, గోపీచంద్ మలినేని వరుస హిట్స్ తో జోరు మీద ఉన్నాడు. కనుక బాలయ్య 111 సినిమా హిట్ ఖాయం అని అభిమానులు ధీమాతో ఉన్నారు.

## జూనియర్ నితిన్ చికిరి చికిరి

**ఇప్పుడు టాలీవుడ్ నటుడు నితిన్ కుమారుడు ఏడాది వయసున్న అవ్యత్ కూడా చికిరి పాటకు స్టెప్పు కలిపాడు.**

చికిరి చికిరి.. కొద్ది రోజులుగా ఇంటర్నెట్‌ని ఊపేస్తున్న లేటెస్ట్ సాంగ్ ఇది. చికిరి. పాటకు రామ్ చరణ్ మ్యాజికల్ హుక్ స్టెప్, చీరలో జాన్వీ హొయలు ప్రత్యేక ఆకర్షణగా మారగా, స్వరమాంత్రికుడు, ఆస్కార్ గ్రహీత ఏ.ఆర్ రెహమాన్ మాస్ బీట్ గుండెల్లో లయను పెంచుతోంది. చికిరి పాటకు యూత్ వెర్రిగా డ్యాన్సులు చేస్తున్న వీడియోలు ఇంటర్నెట్ లో వైరల్ అవుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఇది ఒక వెర్రి వ్యామోహంగా మారింది. ప్రభాస్‌తో సినిమా చేస్తూ... ఎన్టీఆర్‌పై ఇంట్రస్ట్ ఇప్పుడు టాలీవుడ్ నటుడు నితిన్ కుమారుడు ఏడాది వయసున్న అవ్యత్ కూడా చికిరి పాటకు స్టెప్పు కలిపాడు. చిన్నారి అవ్యత్ డాడీ నితిన్ తో కలిసి కార్ లో వెళుతున్నాడు. డెక్ లో చికిరీ పాట వినిపిస్తోంది. అద్భుతమైన బీట్ కి తగ్గట్టే, డాడీతో పాటు చేతిని తిప్పుతూ అవ్యత్ ఈ పాటను ఆస్వాధిస్తున్నాడు. నితిన్ ఒడిలో కూచుని అతడు ఎంతో క్యూట్ గా కనిపిస్తున్నాడు. 2020 లో నితిన్- షాలిని జంట వివాహమైంది. 2024లో వీరికి అవ్యత్ జన్మించాడు. ఈ జంట గత సంవత్సరం సెప్టెంబర్‌లో తమ మొదటి బిడ్డ పుట్టాడని ప్రకటించి అభిమానులను ఆనందపరిచారు. సోషల్ మీడియా లో నితిన్ ఆ బిడ్డ పేరు అవ్యత్ అని ప్రకటిస్తూ... మా కుటుంబంలో కొత్త స్టార్ అని ఆనందం వ్యక్తం చేసాడు. చిన్నారి అవ్యత్ రాక నితిన్- షాలిని కుటుంబాలకు ఎంతో ఆనందాన్నిచ్చింది. ఈ జంట తమ వ్యక్తిగత జీవితాన్ని సోషల్ మీడియాల్లో పోస్ట్ చేసిన ప్రతిసారీ అభిమానులు ప్రేమను ప్రదర్శిస్తూనే ఉన్నారు. అవ్యత్ కు ఒక సంవత్సరం నిండిన క్రమంలో వేడుకలకు సంబంధించిన ఫోటోలు వైరల్ అయ్యాయి. మళ్లీ ఇప్పుడు అవ్యత్ కార్ లో తన తండ్రితో వెళుతూ చికిరీ పాటను ఆస్వాధిస్తున్న వీడియో ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతోంది. పాపం శ్రద్ధా... విఠాబాయి కోసం చాలా కష్టం నితిన్ నటించిన చివరి సినిమాలు ఆశించిన విజయాలు సాధించలేదు. అతడు నటించిన తమ్ముడు ఇటీవల నెట్‌ఫ్లిక్స్ లో స్ట్రీమ్ అవుతోంది. తదుపరి నితిన్ ఒక స్పోర్ట్స్ డ్రామాలో కనిపించనున్నారు. విక్రమ్ కే కుమార్ దర్శకత్వం వహించనున్న ఈ స్పోర్ట్స్ డ్రామాపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇష్క్ లాంటి బ్లాక్ బస్టర్ కోసం విక్రమ్ కే- నితిన్ కలిసి పని చేసారు. అందుకే తదుపరి సినిమా పెద్ద హిట్ అవుతుందని అభిమానులు ఆశిస్తున్నారు.

## రామ్ తో రూమర్లు.. ఫుల్ క్లారిటీ ఇచ్చిన భాగ్యశ్రీ



హీరోయిన్ భాగ్యశ్రీ టాలీవుడ్ లో వరుసగా సినిమాలు చేస్తూ మంచి గుర్తింపు సంపాదించుకున్న విషయం తెలిసిందే. మిస్టర్ బచ్చన్, కింగ్ డమ్ సినిమాల తర్వాత రీసెంట్ గా కాంత మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన అమ్మడు.. ఇప్పటి వరకు సరైన హిట్ ను అందుకోలేదు. కానీ తన అందం, అభినయంతో అందరినీ ఫిదా చేసిందని చెప్పాలి. ఇప్పుడు ఆంధ్రా కింగ్ తాలుకా మూవీతో అదిరిపోయే హిట్ అందుకోవాలని చూస్తున్నారు భాగ్యశ్రీ. నవంబర్ 28వ తేదీన విడుదల కానున్న ఆ సినిమాలో రామ్ పోతినేని సరసన నటించిన ఆమె.. మరోసారి తన యాక్టింగ్ తో అలరించడం దాదాపు ఖాయమే. అదే సమయంలో ఆమె రిలేషన్ షిప్ గురించి కొద్ది రోజులుగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. పాపం శ్రద్ధా... విఠాబాయి కోసం చాలా కష్టం రామ్ పోతినేని- భాగ్యశ్రీ బొర్సే మధ్య సమ్ థింగ్ సమ్ థింగ్ ఉందంటూ కొంతకాలంగా ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. ఆంధ్రా కింగ్ తాలూకా మూవీ షూటింగ్ టైమ్ లోనే ప్రేమలో పడ్డారని ప్రచారం జరుగుతోంది. కానీ అందులో నిజం అనేది ఎవరికీ తెలియకపోయినా.. రూమర్స్ మాత్రం సోషల్ మీడియాలో స్ప్రెడ్ అవుతూనే ఉన్నాయి. ఇప్పటికే ఆ విషయంపై పలుమార్లు పరోక్షంగా స్పందించిన భాగ్యశ్రీ బొర్సే.. ఇప్పుడు ఓ ఇంటర్వ్యూలో క్లారిటీ ఇచ్చారు. తాను, రామ్ మంచి ఫ్రెండ్స్ అని తెలిపారు. అంతేకాదు రామ్ ను తాను ఆరాధిస్తానని చెప్పారు. ఆయన చాలా మంచి యాక్టర్ అంటూ ప్రశంసలు కురిపించారు. సినిమా కోసం కష్టపడి పని చేస్తారని కొనియాడారు. బాలకృష్ణ మూవీలో స్వింగ్ జరా సర్‌ప్రైజ్...! ప్రస్తుతం భాగ్యశ్రీ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ గా మారగా.. రూమర్స్ కు క్లియర్ గా చెక్ పడినట్లయింది. అయితే రీసెంట్ గా మరో ఇంటర్వ్యూలో తాను ఎవరితో లవ్ లో లేనని తెలిపారు. అయితే కన్ఫర్మ్ గా లవ్ మ్యారేజ్ చేసుకుంటానని చెప్పారు. దీంతో ప్రేమలో లేకుండా లవ్ మ్యారేజ్ చేసుకుంటానని ఎలా చెబుతున్నారని హోస్ట్ అడిగారు. అప్పుడు తనకు ప్రేమ మీద విపరీతమైన విశ్వాసం ఉందని చెప్పిన భాగ్యశ్రీ.. ఎప్పటికైనా తనకు అర్థం చేసుకుని, నచ్చే వ్యక్తి జీవితంలోకి వస్తాడనే నమ్మకం ఉందని అన్నారు. అందుకే ప్రేమ వివాహం చేసుకోవాలని అనుకుంటున్నానని క్లారిటీ ఇచ్చారు. దీంతో ప్రేమ విషయం దాస్తున్నారని కొందరు నెటిజన్లు కామెంట్లు పెట్టారు. కానీ ఇప్పుడు ఆమె రిలేషన్ షిప్ వార్తలపై స్పష్టత ఇచ్చారు.



## రాజు వెడ్స్ రాంబాయి.. 3 రోజుల లెక్క ఎంతంటే?

**'రాజు వెడ్స్ రాంబాయి'.. ఇప్పుడు ఎక్కడ చూసినా ఇదే మాట. ఒక హార్ట్ టచింగ్ లవ్ స్టోరీగా వచ్చిన ఈ సినిమాకు ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్నారు.**

బాక్సాఫీస్ దగ్గర ఎప్పుడు ఏ మ్యాజిక్ జరుగుతుందో ఎవరూ ఊహించలేరు. స్టార్ హీరోలు లేరు, భారీ బడ్జెట్ లేదు.. అయినా సరే థియేటర్ల దగ్గర హౌస్ ఫుల్ బోర్డులు కనిపిస్తున్నాయి. కంటెంట్ ఉంటే జనం నెత్తిన పెట్టుకుంటారని మరోసారి రుజువైంది. కేవలం మౌత్ టాక్ తోనే దూసుకెళ్తున్న ఒక చిన్న సినిమా, ఇప్పుడు ట్రేడ్ వర్గాల లెక్కలను తారుమారు చేస్తోంది. 'రాజు వెడ్స్ రాంబాయి'.. ఇప్పుడు ఎక్కడ చూసినా ఇదే మాట. ఒక హార్ట్ టచింగ్ లవ్ స్టోరీగా వచ్చిన ఈ సినిమాకు ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్నారు. క్రిటిక్స్ సైతం ఈ 'కల్ట్' సినిమాను ప్రశంసిస్తున్నారు. మొదట చిన్న సినిమాగా రిలీజ్ అయినా, ఇప్పుడు వస్తున్న రెస్పాన్స్ చూస్తుంటే ఇది పెద్ద రేంజ్ హిట్టు దిశగా వెళ్తున్నట్లు చిత్ర యూనిట్ చెబుతోంది. పాపం శ్రద్ధా... విఠాబాయి కోసం చాలా కష్టం అసలు విషయం ఏంటంటే, ఈ సినిమా కలెక్షన్స్ రోజురోజుకూ పెరుగుతున్నాయి. మొదటి రోజు కంటే రెండో రోజు, రెండో రోజు కంటే మూడో రోజు వసూళ్లు ఎక్కువగా రావడం నిజంగా విశేషం. కేవలం మూడు రోజుల్లోనే ఈ సినిమా ఏకంగా రూ. 7.28 కోట్ల గ్రాస్ వసూలు చేసి అందరినీ ఆశ్చర్యపరిచిందని మేకర్స్ చెబుతున్నారు. ఒక కొత్త హీరో, కొత్త డైరెక్టర్ సినిమాకు ఈ రేంజ్ ఓపెనింగ్స్ రావడం అంటే మామూలు విషయం కాదు. సాయిలు కంపాటి దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాను బన్నీ వాస్, వంశీ నందిపాటి గ్రాండ్ గా రిలీజ్ చేయడం సినిమాకు బాగా ప్లస్ అయ్యింది. అఖిల్ రాజ్, తేజస్విని తమ నటనతో ఆడియన్స్ ను కట్టిపడేశారు. ముఖ్యంగా క్లైమాక్స్ ఎమోషన్స్, రా అండ్ రస్టిక్ మేకింగ్ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తున్నాయి. అందుకే జనం థియేటర్లకు క్యూ కడుతున్నారని మేకర్స్ చెబుతున్నారు. బాలకృష్ణ మూవీలో స్వింగ్ జరా సర్‌ప్రైజ్...! ఈ సినిమా విజయం వెనుక టెక్నికల్ టీమ్ కృషి కూడా ఉంది. సురేష్ బొబ్బిలి మ్యూజిక్, వాజిద్ బేగ్ సినిమాటోగ్రఫీ సినిమా మూడ్ ను బాగా ఎలివేట్ చేశాయి. వేణు ఊడుగుల, రాహుల్ మోపిదేవి నిర్మాణ విలువలు సినిమాను రిచ్ గా చూపించాయి. 99 రూపాయల టికెట్ ధర కూడా ఈ కలెక్షన్స్ కి ఒక ప్రధాన కారణంగా చెప్పవచ్చు. 'రాజు వెడ్స్ రాంబాయి' బాక్సాఫీస్ దగ్గర సైలెంట్ గా వచ్చి వయొలెంట్ హిట్ కొట్టింది. మూడు రోజుల్లోనే 7 కోట్లు దాటడం అంటే, లాంగ్ రన్ లో ఈ సినిమా ఇంకెన్ని కలెక్షన్స్ అందుకుంటుందో చూడాలి. చిన్న సినిమాలకు ఇదొక ఊపిరి పోసిన విజయమని అంటున్నారు. కంటెంట్ బాగుంటే కలెక్షన్స్ వాటంతట అవే వస్తాయని మేకర్స్ సినిమాను మరింత ప్రమోట్ చేస్తున్నారు.



## ఆ సినిమాకు నేషనల్ అవార్డు వచ్చినా కొత్త అవకాశాలు మాత్రం రాలేదు

మామూలుగా సినీ ఇండస్ట్రీలో ఎవరికైనా ఒక సక్సెస్ వస్తే ఆ తర్వాత ఆఫర్లు ఎలా క్యూ కడతాయో అందరికీ తెలిసిందే. కానీ ఓ స్టార్ హీరోయిన్ కు మాత్రం కెరీర్ బెస్ట్ మూవీ వచ్చాక కూడా ఆరేడు నెలల పాటూ ఎలాంటి కొత్త ఆఫర్లు రాలేదని చెప్తోంది. ఆ హీరోయిన్ ఎవరో కాదు, మలయాళ భామ కీర్తి సురేష్. ఇండియన్ మూవీ హిస్టరీలో ఇప్పటివరకు వచ్చిన బెస్ట్ బయోపిక్స్ లో సావిత్రి జీవితంపై తీసిన మహానటి సినిమా కూడా ఒకటి. %సాశ్రీంశీ =ఝుం% - ఖుష్బూ ఐటెం సాంగ్ కౌంటర్... మీ ఫ్యామిలీ వాళ్లే అయ్యి ఉంటారు! సావిత్రితో నేషనల్ అవార్డు అందుకున్న మహానటి ఆ సినిమాలో సావిత్రి క్యారెక్టర్ లో ఎంతో గొప్ప యాక్టింగ్ చేసి ఆడియన్స్‌తో కన్నీళ్లు పెట్టించిన కీర్తి సురేష్ మహానటి మూవీలో యాక్టింగ్ కు గాను నేషనల్ అవార్డు కూడా అందుకున్నారు. అప్పటివరకు సినిమాల సెలక్షన్ తో సతమతమవుతున్న కీర్తి సురేష్ కు మహానటి సినిమా కొత్త కెరీర్ ను అందించింది. ఈ సినిమాతో కీర్తి అందుకున్న సక్సెస్, క్రేజ్, నటిగా ఆమె పొందిన గుర్తింపు అంతా ఇంతా కాదు. ప్రభాస్‌తో సినిమా చేస్తూ... ఎన్టీఆర్‌పై ఇంట్రస్ట్ మహానటి తర్వాత ఖాళీ గా ఉన్న కీర్తి సావిత్రి క్యారెక్టర్ లో జీవించి మెప్పించిన కీర్తి సురేష్ మహానటి తర్వాత వరుస ఛాన్సులతో బిజీగా ఉంటుందనుకుంటే తనకు ఓ వింత ఎక్స్‌పీరియెన్స్ ఎదురైనట్టు చెప్పారు. మహానటి తర్వాత తన లైఫ్ లో ఎదురైన పరిణామాల గురించి కీర్తి రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. మహానటి తర్వాత ఇండస్ట్రీలో తన మీద అంచనాలు చాలా పెరిగాయని చెప్పారు కీర్తి. ఆ సినిమా తర్వాత తనను స్పెషల్ క్యారెక్టర్లలోనే ఆడియన్స్ ఊహించుకున్నారని, అందుకే తనకు ఆ తర్వాత రెగ్యులర్ కమర్షియల్ సినిమాలు రాలేదని, దర్శకనిర్మాతలు కూడా తనను మహానటి లాంటి క్యారెక్టర్లలోనే ఊహించుకున్నారని, అందుకే తనకు కథలు, క్రియేటివ్ క్యారెక్టర్లు ఎక్కువగా రాలేదని, మహానటి రిలీజైన తర్వాత తనకు 6 నెలల పాటూ ఎలాంటి ఛాన్సులు రాలేదని కీర్తి చెప్పారు. పాపం శ్రద్ధా... విఠాబాయి కోసం చాలా కష్టం రివాల్వర్ రీటాగా ప్రేక్షకుల ముందుకు రానున్న కీర్తి ఆ ఆరు నెలల్లో తనకు ఎవరూ కథలు కూడా చెప్పలేదని, ఆ గ్యాప్ ను తాను మేకోవర్ కోసం వాడుకున్నట్టు చెప్పారు కీర్తి. కొంచెం టైమ్ తీసుకుని ఓపికగా వ్యవహరించాక కీర్తికి మళ్లీ ఛాన్సులు వచ్చి, స్టార్ హీరోలందరి సరసన నటించి స్టార్ హీరోయిన్ గా మారగా, కీర్తి నటించిన రివాల్వర్ రీటా నవంబర్ 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. గత కొన్నాళ్లుగా సినిమాల విషయంలో కాస్త బ్రేక్ తీసుకున్న కీర్తికి ఈ సినిమా సక్సెస్ ఎంతో కీలకం కానుంది.

## విడుదలకు ముందే అదిరిపోయే బిజినెస్

**సరిగ్గా ఇప్పుడు టాలీవుడ్ యంగ్ హీరో ఆది సాయికుమార్ సినిమా విషయంలో ఇదే జరిగింది. విడుదలకు ఇంకా నెల రోజులు ఉండగానే, శంభాల సినిమా టేబుల్ ప్రాఫిట్ దిశగా అడుగులు వేస్తోంది.**




ఈ రోజుల్లో కంటెంట్ ఉంటే చాలు.. కాసుల వర్షం కురుస్తుందని మరోసారి రుజువైంది. హీరో గత సినిమాలు హిట్టయ్యాయా అన్నది పక్కన పెడితే.. కథలో దమ్ముంటే బిజినెస్ దానంతట అదే జరుగుతుంది. సరిగ్గా ఇప్పుడు టాలీవుడ్ యంగ్ హీరో ఆది సాయికుమార్ సినిమా విషయంలో ఇదే జరిగింది. విడుదలకు ఇంకా నెల రోజులు ఉండగానే, శంభాల సినిమా టేబుల్ ప్రాఫిట్ దిశగా అడుగులు వేస్తోంది. ఈమధ్య కాలంలో నాన్ థియేట్రికల్ రూట్లో సినిమాలకు అంతగా బిజినెస్ కలిసి రావడం లేదు. కానీ శంభాల సినిమా కాన్సెప్ట్, రీసెంట్ గా వచ్చిన ట్రైలర్ క్రియేట్ చేసిన ఇంపాక్ట్ తో సీన్ మొత్తం మారిపోయింది. మేకర్స్ ఊహించని రేంజ్ లో బిజినెస్ ఆఫర్స్ వచ్చాయి. థియేటర్లో రిలీజ్ కాకముందే డిజిటల్, శాటిలైట్ హక్కుల రూపంలో నిర్మాతల జేబులు నిండాయి. ఖుష్బూ ఐటెం సాంగ్ కౌంటర్... మీ ఫ్యామిలీ వాళ్లే అయ్యి ఉంటారు! ఆది సాయికుమార్ సరికొత్త రోల్ లో నటిస్తున్న మిస్టిక్ థ్రిల్లర్ 'శంభాల' ఓటీటీ హక్కులను ప్రముఖ తెలుగు ఓటీటీ సంస్థ 'ఆహా' ఫ్యాన్సీ రేటుకు దక్కించుకుంది. కేవలం టీజర్, ట్రైలర్ చూసే ఈ డీల్ క్లోజ్ అయినట్లు తెలుస్తోంది. ఇక బుల్లితెర విషయానికి వస్తే, ప్రముఖ ఛానల్ 'జీ తెలుగు' ఈ సినిమా శాటిలైట్ హక్కులను సొంతం చేసుకుంది. రిలీజ్ కు ముందే ఇలా రెండు మెయిన్ డీల్స్ క్లియర్ అవ్వడం సినిమాపై ఉన్న క్రేజ్ ను చూపిస్తోంది. అసలు ఈ రేంజ్ డిమాండ్ రావడానికి ప్రధాన కారణం ఇందులోని కథాంశం. 1980ల నాటి పల్లెటూరు, ఉల్కాపాతం, శివుడు, అసురుడి మధ్య యుద్ధం అనే బ్యాక్‌డ్రాప్ బయ్యర్లను బాగా ఆకర్షించింది. ట్రైలర్ లో సాయికుమార్ వాయిస్ ఓవర్, సూపర్ నేచురల్ ఎలిమెంట్స్ సినిమా స్థాయిని పెంచేశాయి. సైన్స్ కు, దైవశక్తికి మధ్య జరిగే యుద్ధం కాబట్టి ఆడియన్స్ కచ్చితంగా కనెక్ట్ అవుతారని ఓటీటీ, టీవీ ఛానళ్లు నమ్ముతున్నాయి. ప్రభాస్‌తో సినిమా చేస్తూ... ఎన్టీఆర్‌పై ఇంట్రస్ట్ యుగంధర్ ముని దర్శకత్వంలో రాజశేఖర్ అన్నభీమోజు, మహీధర్ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రం విజువల్ గా చాలా గ్రాండ్ గా ఉండబోతోంది. ఆది సాయికుమార్ ఇందులో జియాలజిస్ట్ గా చేస్తుండగా, అర్చన అయ్యర్, స్వాసిక హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఓ వైపు గ్రాఫిక్స్, మరోవైపు గ్రిప్పింగ్ స్క్రీన్ ప్లే తో వస్తున్న ఈ సినిమాను 'ఆహా' చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్లు టాక్. బిజినెస్ పరంగా ఇప్పటికే సక్సెస్ కొట్టిన 'శంభాల', బాక్సాఫీస్ దగ్గర కూడా అదే జోరు చూపిస్తుందేమో చూడాలి. డిసెంబర్ 25న క్రిస్మస్ కానుకగా ఈ సినిమా గ్రాండ్ గా థియేటర్లలోకి రానుంది. ఇక పవర్ఫుల్ హిట్టు కోసం చూస్తున్న ఆదికి.. ఈ సినిమా కమర్షియల్ గా పెద్ద బ్రేక్ ఇచ్చేలా కనిపిస్తోంది.